ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 27, ఆగష్టు 2023 16 పేజీలు



# పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



9వ పేజీలో...



# నేడు ఖమ్మంకు అమిత్ షా

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేడు ఖమ్మం రానున్నారు. ఖమ్మం కేంద్రంగా జరుగుతున్న భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. అమిత్ షా సభను సక్సెస్ చేసేందుకు కమలదళం పరుగులు పెడుతుంది. నేడు ఖమ్మం నడిబొడ్డున నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు లక్ష మందిని తరలించేందుకు కాషాయ నేతలు గ్రౌండ్ వర్కు పూర్తి చేశారు. ఇప్పటికే ఖమ్మం నగరాన్ని కాషాయ తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలతో నింపేశారు. ఈ బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట జిల్లా నుంచి కూడా భారీగా ప్రజలను తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం జరుగనున్న బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు స్టేజీ నిర్మాణం తోపాటు భారీ కేడ్లు, ఫ్లెక్సీల ఏర్పాట్లు చకచకా పూర్తి చేశారు. అమిత్ షా పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను ఆ పార్టీ జాతీయ నాయకత్వం పూర్తిగా దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే గత 15 రోజులుగా గోవా ఎమ్మెల్యేతో పాటు, రాష్ట్ర నాయకులు ఖమ్మంలోనే మకాం వేశారు.

2 లో..

- ఖమ్మం వేదికగా భారీ బహిరంగ సభ
- భారీ ఏర్పాట్లు చేసిన కమల దళం
- నగరం అంతా కాషాయ తోరణాలు
- లక్ష మంది లక్ష్యంగా నాయకుల కసరత్తు
- అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ
- భారీ భద్రతా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం
- అమిత్ షా భద్రాచలం టూర్ రద్దు



# నూతన ఆలోచనలకు తెరతీయనున్న.. బీజేపీ సభ

- నార్త్ ఈస్టర్న్ స్టేట్స్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది
- ఎర్రజెండా మాత్రమే ఉన్న త్రిపురలో కూడా బీజేపీ గెలిచింది
- రేపు తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుంది
- బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

8వ పేజీలో...

# అమిత్‌షా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



9వ పేజీలో...

# పెద్దాయన కదలికలపై ఇంటిలిజెన్స్ నిఘా

16వ పేజీలో...

అశ్వారావు పేట–ప్రభాతవార్త

ఎన్నికలన్నాక రకరకాల కప్పగంతులు, మార్పుచేర్పులు, ఎప్పుడూ ఉండేవే. అందులో పెద్దగా ఆశ్చర్యపోవాల్సింది ఏదీ లేనప్పటికీ, అశ్వారావుపేట సిగ్మెంట్‌లో ఈసారి మాత్రం చిత్రవిచిత్రాలు దొర్లుతున్నాయి. సిట్టింగ్ ఎంఎల్‌ఏ మెచ్చా.నాగేశ్వరరావు తిరిగి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా తిరుగులేని విజయాన్ని సాధిస్తారని, తన అనుచరగణమంతా ధీమా వ్యక్తం చేస్తున్నా రు. తుమ్మల నాగేశ్వరరావు వల్ల ప్రతికూల తలేవీ ఉండవని ఆ పార్టీ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుండగా, శనివారం ఒక ఆసక్తికర పరిణామం ప్రభాతవార్త దృష్టికి వచ్చింది.

- క్యాడర్‌కి సూచన ప్రాయంగా వెల్లడించిన ప్రముఖుడు
- పేట నియోజకవర్గంలో వేగంగా రాజకీయ సమీకరణాలు



# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

16వ పేజీలో...

# నేడు ఖమ్మంకు అమిత్ షా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జిల్లాలో పర్యటించి జన సమీకరణపై దృష్టి సారించారు. జన సమీకరణ కోసం రెండు జిల్లాల నాయకత్వానికి బాధ్యతలు అప్పగించగా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచార సభగానే భావిస్తున్నారు. ప్రజలను హామీలు ఇప్పించడమే కాక బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల కోసం అమలు చేయనున్న పథకాలను అమిత్ షాతో చెప్పించేందుకు ప్రణాళిక ఫైనల్ చేశారు. రైతులకు భరోసా ఇచ్చేలా సభ ఉంటుందని ఇప్పటికే ఈటల రాజేందర్ ప్రకటించారు. దీంతో సభకు రైతులను పెద్ద సంఖ్యలో తరలించి.. వారిని ఆకట్టుకోవాలని ఆలోచనలో ఉన్నారు. బీజేపీ ఉమ్మడి జిల్లా రాజకీయ చరిత్రలో చూస్తే కేంద్ర మంత్రి హోదాలో పార్టీ అగ్ర నాయకత్వం ఖమ్మం సభకు రావడం ఇదే తొలిసారి అవుతుంది. ఈసభా వేదికగానే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పార్టీల నుంచి నేతల చేరిక ఉంటుందని తెలిసింది.

**అమిత్ షా షెడ్యూల్ ఇలా..**

నేడు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 1:30 గంటలకు గన్నవరంలో దిగి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఖమ్మంకు చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ, ముఖ్యనేతలతో సమావేశమవుతారు. సాయంత్రం 5:45 గంటల ప్రాంతంలో ఖమ్మం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి అహ్మదాబాద్‌కు వెళతారు.

**భారీ భద్రత ఏర్పాట్లు**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ధరమ్ వీర్ జాఖర్‌లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో కేంద్ర హోం మంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత అధికారులు పర్యటన పూర్తయ్యే వరకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు, అన్ని సదుపాయాల అంబులెన్స్ ఫైర్ ఇంజన్, కావాల్సిన వాహనాలు స్పేర్‌తో సహా సిద్ధం చేయాలన్నారు. పటిష్ట కార్యాచరణ చేసి అమలు చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సహా సన్నద్ధం అవ్వాలన్నారు.

**భద్రాచలం పర్యటన రద్దు**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా భద్రాచలం పర్యటన రద్దయ్యింది. కేవలం ఖమ్మం వరకే అమిత్ షా కార్యక్రమం కొనసాగుతుంది.

# ఇస్రోలో గల్లీ కుర్రోడు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన డి.రాము అనే యువకుడు ఇదే గ్రామంలో ప్రగతి స్కూల్ నందు పదవ తరగతి వరకు చదువుకుని ఇస్రోలో సైంటిస్ట్‌గా ఉద్యోగం సాధించి ఇటీవల చంద్రయాన్-3 విజయవంతం కావడంతో అందులో పని చేస్తున్న ప్రతి ఒక్కరిని దేశ ప్రజలు అభినందించారు. ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారతదేశంలో దేశ పౌరుడిగా మన గ్రామానికి చెందిన యువకుడు కూడా ఉండటం గర్వకారణం. ఆయన తండ్రి ఉరాజు విద్యుత్ శాఖలో సీనియర్ లైన్మెన్‌గా సారపాక సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహించి ప్రస్తుతం భద్రాచలం సీనియర్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పేద కుటుంబం నుండి రాము అరుదైన చంద్రయాన్-3 విజయంలో ఆయన కూడా ఉండటం ఈ ప్రాంత వాసులు ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నారు. డి.రాము 10వ తరగతి వరకు ప్రగతి స్కూల్‌లో, ఇంటర్మీడియట్ నారాయణ కాలేజీ విజయవాడలో, బీటెక్ భరత్ ఇంజనీరింగ్ కాలేజీ హైదరాబాద్, మల్లారెడ్డి విద్యాసంస్థలలో పిహెచ్డి చేసి ఇస్రోలో సైంటిస్ట్‌గా ఉద్యోగం సంప్రదించి చంద్రయాన్-3 ప్రయోగంలో ఆయన కూడా ఉండటం విశేషం.

# కేంద్ర మంత్రి అమిత్ షా భద్రాచలం అభివృద్ధి పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలి

**-సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**



కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భద్రాచలం పర్యటన సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్‌లతో కూడిన ప్లకార్డులు చేతపూని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నరేంద్ర మోదీ ప్రధాని అయిన వెంటనే పోలవరం ముంపు పేరుతో భద్రాచలం ప్రాంతాన్ని ముక్కలు చేసి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. భద్రాచలం పట్టణం అభివృద్ధి నిరోధకంగా మారడానికి బీజేపీయే కారణమని అన్నారు. భద్రాచలం అనుకొని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణ కలుపుతూ స్పెషల్ ఆర్డినెన్స్ తెచ్చే విధంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలం పట్టణంకు ముంపు ప్రమాదముందని, పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి భద్రాచలం పట్టణ రక్షణకు చర్యలు చేపట్టాలని, భద్రాచలం అభివృద్ధికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, భుక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, యు.జ్యోతి, జీవనజ్యోతి, నాగరాజు, జి.లక్ష్మణ్, కోరాడ శ్రీనివాస్, భూపేంద్ర, ఎస్‌డి ఫిరోజ్, సొసైటీ డైరెక్టర్ చాట్ల శ్రీనివాస్, డి.రామకృష్ణ, జి.రాధా, వెదుళ్ళ శ్రీనివాస్, కాకా రమణ, జి.నాగలక్ష్మి, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానంలో జరిగే నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి శనివారం ఏలూరుకు చెందిన చుక్కా పద్మావతి రూ.50వేల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈమె ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు సమర్పించారు. శ్రీస్వామి వారిని దర్శించు కున్న అనంతరం దేవస్థానం ఆవరణలోని శ్రీలక్ష్మీతా యారమ్మ వారి సన్నిదిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ చేశారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి, వాటిని కాపాడాలి

**సోమనాథ స్మృతివనంలో మొక్కలు నాటి మంత్రి దయాకర్‌రావు**



**జనగామ ప్రతినిధి, ఆగస్టు26, ప్రభాతవార్త;**

ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని కాపాడాల్సిన బాధ్యతలను తీసుకోవాలని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా పాలకుర్తిలోని సోమనాథ స్మృతి వనంలో మొక్కలను నాటారు. ఈమేరకు మంత్రి మాట్లాడుతూ హరితహారం ద్వారానే రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచుకోవడం జరుగుతుందని, వర్షాలు సైతం సుభిక్షంగా పడుతున్నాయని తెలిపారు. గతంలో నీరు చుక్కలేకుండా ఇబ్బందులు పడిన ప్రజలు నేడు సంతోషంతో ఉన్నారని అన్నారు. ఇదంత కేసీఆర్‌తోనే సాధ్యమైందని తెలిపారు. ఒక్క ప్రభుత్వమే చేయాలంటే సాధ్యం కాదు ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని పెంచుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందని, కొత్త ఇల్లు కడితే ఇంట్లో మొక్కలను పెంచుకునేందుకు స్థలం ఉంచుకొని మొక్కలను నాటుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ శివలింగయ్య, జెడ్పిసీఈవో, డీఆర్డీవో, అటవిశాఖల అధికారులతో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**ప్రభాతవార్త- హన్మకొండ:**

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం ఓటరు నమోదు ఈవిఎం వినియోగంపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్వీప్ ఓటరు నమోదు, ఓటు హక్కు, ఈవిఎంల వినియోగంపై జిల్లాలోనివ ఇవిధ కళాశాలల యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ ఒకటి నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. అదేవిధంగా ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరు కచ్చితంగా తమ ఓటు హక్కులను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. ప్రత్యేక కాంపెయిన్లో భాగంగా ఈ నెల 26, 27 వచ్చే నెల 2, 3వ తేదీల్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని అర్హులైన ఓటరు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా, శుక్లా, పరిశ్రమల శాఖ జీఎం హరిప్రసాద్, జిల్లాలోని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీచర్‌గా మారిన కలెక్టర్

**గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ శశాంక కొద్దిసేపు టీచర్‌గా మారారు. పాఠశాల తరగతి గదులకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఆంగ్లం, తెలుగు భాషల్లో వారి పేర్లు, కొన్ని వాక్యాలు రాయించి ఆ భాషలపై వారి పట్టును పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. జిల్లా కలెక్టర్ శశాంక శనివారం తన మండల పర్యటనలో భాగంగా బొద్దుగొండ యుపిఎస్‌ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, పని చేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలకే వచ్చే విధంగా ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారితో పాఠాలు చదివించి విషయ సామర్థ్యాలను పరిశీలించారు. బ్లాక్‌బోర్డుల నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం అన్ని కోణాల్లో కృషి చేస్తున్నదన్నారు.

## యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. హెచ్ శివలింగయ్య**

**దేవరుప్పుల, పాలకుర్తి, ప్రభాతవార్త :**

18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. హెచ్ శివలింగయ్య పిలుపునిచ్చారు. శనివారం దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరు తమ ఓటుహక్కు ఓటర్ లిస్టులో ఉందోలేదో చూసుకోవాలని, తమ ఓటరు కార్డులో ఏదైనా తప్పులు ఉన్నచో సవరణలు కూడా చేసుకోవచ్చని తెలియజేశారు. అలాగే నూతన ఓటర్లను గుర్తించే పనిలో అధికారులు ఉండగా 18సంవత్సరాలు నిండిన యువతీయువకులకు కలెక్టర్ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని, తమ యొక్క ఓటు విలువను పొందాలని సూచించారు. అదేవిధంగా పాలకుర్తిలోను పలు సెంటర్లను పరిశీలించి అధికారులకు సూచనలను, ఆదేశాలను జారిచేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ ఎన్నికల అధికారులు,స్థానిక ప్రజలఉన్నారు.

## పంచాయతీలలో మొక్కలు నాటిన ఎంపీపీ



*సత్తుపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:*
రాష్ట్రంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని 21 గ్రామ పంచాయాతీలలో 18 వేల మొక్కలు ఒకే రోజు నాటడం జరిగిందని ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటీసీ కూసంపూడి రామారావులు పేర్కొన్నారు. మండలంలోని గంగారం, బేతుపల్లి, బుగ్గపాడు, కాకర్లపల్లి తదితర గ్రామ పంచాయతీలో ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్రావు, జెడ్పిటీసీ రామారావులు పాల్గొని శనివారం మొక్కలు నాటారు. ప్రభుత్వం ఈ హరితహారం పథకం ద్వారా అంతరించి పోతున్న అడవుల స్థానే మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రవేశ పెట్టిందని, నాటిన మొక్కలన్నీ బ్రతికించే విధంగా ఆయా పంచాయతీల సెక్రటరీలు, సర్పంచ్‌లు బాధ్యత తీసుకొని రక్షించాలని వారికి సూచించారు. కిష్టారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ రేణుకా ఈశ్వర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ వెంకటేష్, ఏవో శ్రీనివాస్‌లు హాజరై మొక్కలు నాటారు. మండలంలో హరితహార కార్యక్రమంలో ఎంపీడివో జయరామ్‌తో పాటు సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాస్‌రెడ్డి,పాకాలపాటి శ్రీనివాసరెడ్డి, వొగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, తుమ్మూరు సరస్వతి దామోదర్‌డ్డి, కారం జయేందర్‌రావు, ఎంపీవో కృష్ణ తదితర సర్పంచ్‌లు, ఎంపిటీసీలతో పాటు ఏపీవో బాబురావు, ఎంపీఓ కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి



*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త*
లారీ, ఆటో ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కట్టుగూడెం గ్రామ శివారు జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగింది. స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం జూలూరుపాడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దర్గా అలీ (23) వియంబంజరు వెళ్తుండగా కట్టెల లోడుతో కొత్తగూడెం వైపు వెళుతున్న లారీని ఎదురుగా ఢీ కొట్టటంతో అలీతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న వట్టికొండ రవి (22) లు అక్కడికక్కడే మృతి చెందారని తెలియజేశారు. సమాచారం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై షాహినా గ్రామస్తుల సహకారంతో ప్రమాదంలో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు అలీ ఆటో డ్రైవర్ కాగా, రవి - తల్లి, దండ్రులు చనిపోవటంతో బందువుల వద్ద ఉంటూ శుభకార్యాలకు డెకరేషన్లు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే సండ్ర



*తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త*
కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా తల్లాడ నుండి కొత్తగూడెం వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మైత్రి వెంచర్‌లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శ్రీకారం చుట్టారు. మొక్కలు నాటటం ద్వారా వర్షాలు పడతాయని కేసీఆర్ సంకల్పంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఈఓ వై. సువర్ణ ఉమతో పాటు పలువురు సర్పంచ్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి



*కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:*
చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు .దారావత్ సాయిరాం (24)ను తల్లి కుటుంబ పోషణపై దృష్టి సారించాలని, పనిచేయకుండా తిరుగుతూ కాలాన్ని వృదా చేయవద్దని కోరడంతో క్షణికావేశానికి లోనై జీవితం మీద విరక్తి చెంది పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ తల్లి దేవి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత



*కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:*
కేవీవీవీ (కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ వేద సన్నిహిత) మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కనకపూడి మహేష్ అనూష కూతురు అక్షిత చదువు నిమిత్తం శనివారం ఆ ట్రస్ట్ చైర్మన్ కొరిపల్లి శ్రీనివాస్ దళిత రత్న రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. పుస్తకాలు, యూనిఫామ్‌ను కొనుగోలు చేసుకుని బాగా చదావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా ఎంహెచ్‌డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ,అధికార ప్రతినిధి సగుర్తి కోటేశ్వరరావు మాదిగ,ప్రచార కార్యదర్శి కనకపూడి వీరస్వామి మాదిగ, ఎమ్‌హెచ్‌డి జిల్లా నాయకులు నండ్రు వెంకన్న మాదిగ, కొమ్ము వెంకన్న మాదిగ, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి మతం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపొందిం చాలి



*కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :*
పచ్చదనంను పల్లెల్లో మరింతగా పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి,ఎంపివో జివిఎస్,సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,సొసైటి చైర్మెన్ తీర్ధాల చిదంబరరావు,ఏపివో అద్దంకి శ్రీరాణి,ఏవో బి.తారాదేవి పిలుపు నిచ్చారు. ముచ్చర్ల రామస్వామి గుట్ట వద్ద శనివారం మొక్కలు నాటారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు ప్రతి ఒక్కరు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.కోటి మొక్కలు నాటే కార్యక్రంమలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్,ఈసి వెంకటేశ్వర్లు, టీఏ భాస్కర్, ఎఫ్ఎ మంజుల, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అపూర్వ స్వాగతం పలికిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

*వైరా,ఆగస్ట్26,ప్రభాతవార్త:*
వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారిగా వైరా వచ్చిన నాకు అపూర్వ స్వాగతం పలికి అక్కున చేర్చుకున్న వైరా నియోజకవర్గంలోని జెడ్పిటిసిలకు, ఎంపిపిలకు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులకు, మున్సిపాల్ కౌన్సిలర్లకు, సొసైటీ చైర్మన్‌లకు, సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, వార్డు మెంబర్లకు, దిశా కమిటీ సభ్యులకు, రైతుబంధు మండల అధ్యక్షులకు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులకు, కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అన్నారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇదే ఆత్మీయ ప్రేమానురాగాలు ఇదే ఐక్యతతో అందరితో కిసి ముందుకు సాగుతానని, మీలో ఒకడిగా ఉంటానని, మీరు చూపించిన స్వాగతం ప్రేమ ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. నియోజకవర్గంలో అందరం కలిసి ముందకు వెళదామని బానోతు మదన్‌లాల్ తెలిపారు.

## కోటి మొక్కల నాటే కార్యక్రమం ప్రారంభం



*వైరా,ఆగస్ట్26,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ పరిధిలో గల చెరుకూరి చలపతిరావు వెంచర్, బాలాజి నగర్ నందు సరిపూడి సతీష్ సన్‌రైజ్ వెంచర్ నందు హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ పితాని వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సైదులు, కాంగ్రేస్ నాయకులు కన్నెగంటి హుస్సేన్, వార్డు ఆఫీసర్లు, మెప్మా, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నేత వడ్లమూడికి మాతృవియోగం



*నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:*
ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి సీనియర్ నాయకుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాతృవియోగంకు గురైనారు. వడ్లమూడి వెంకటేశ్వర్లు మాతృమూర్తి వడ్లమూడి తిరుపతమ్మ (96) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం కోనాయిగూడెంలోని స్వగృహం నందు మృతి చెందారు. మృతురాలు తిరుపతమ్మకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా నాయకులు వంగూరి ఆనందరావు, పగిడికత్తుల ఈదయ్య, తోళ్ళ వెంకన్న, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ప్రజాపంథా డివిజన్ నాయకులు సివై పుల్లయ్య, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కొలికపొంగు శ్రీను, వీరస్వామి, వెంకన్న, వడ్లమూడి శ్రీను మృతురాలు తిరుపతమ్మ భౌతికాయంను సందర్శించి నివాళలు అర్పించారు.


### పేరు మార్పు

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయి గూడెం గ్రామ పంచాయతీ తులసియా తండా గ్రామానికి చెందిన భూక్య హీరాని వాడుక బాషలో ఉన్న పేరును భూక్య రాధ వైఫ్ ఆఫ్ రాములు అనే పేరుగా మార్చడమైనది ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ పంచాయతీలో తెలుపగలరు.




## దుమ్ముగూడెంలో ఒక రోజు ఒక కోటి మొక్కల కార్యక్రమం

**-పలు గ్రామపంచాయతీలలో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక రోజు ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమం దుమ్ముగూడెం మండలంలో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో బృహత్ పల్లె ప్రకృతి వనం నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం అధికారులతో పాటు ఫారెస్టు అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో 1000 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఏపీవో సుకన్య, స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు, పలువురు ఫారెస్టు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రహదారి సమస్యను పరిష్కరించాలి

**-ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరించాలి .. సీపీయం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రామారావుపేట గ్రామశివారులో గత 50 సంవత్సరాలుగా రహదారి సమస్యను ఆదివాసీ ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్నారని నూతన రహదారిని నిర్మించి రహదారికి పరిష్కారం చూపాలని సీపీయం పార్టీ రామారావుపేట జోన్ బాధ్యుడు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం రామారావుపేట గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల వారితో మాట్లాడారు. శనివారం కురిసిన భారీ వర్షానికి పొలం పనులకు వెళ్ళే రైతులు, రైతు కూలీలు రహదారిపై భారీగా బురద, వర్షం నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఎన్ని సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. అలాగే రామారావుపేట గ్రామపంచాయతీకి చెందిన డంపింగ్ యార్డ్ కూడా ఆ రహదారి సమీపంలో ఉందని చెత్త ట్రాక్టర్ కూడా ఆ రహదారిపై వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని, గతంలో ఆ రహదారి నిర్మాణానికి అధికారులు సర్వే నిర్వహించి వదిలివేశారని, తక్షణమే బురదమయంగా ఉన్న ఆ రహదారిని నూతనంగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు సోడె రాంబాబు, వర్సా చిన్నారావు, వర్సా వీరస్వామి, కారం వీరస్వామి, కారం సీతారాములు, కుర్స ధర్మరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఉచితంగా తలసీమియా, సికిల్‌సెల్ రక్తహీనత-నిర్ధారణ పరీక్షలు

*భద్రాచలం ప్రభాతవార్త:*




భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ప్రత్యేకంగా గిరిజనులలో పుట్టుకతో వచ్చు తలసీమియా, సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి ఎక్కువగా ఉన్నదని, ఆ వ్యాధితో బాధపడుతున్న రోగులకు జీవితాంతం వ్యాధి తీవ్రతను బట్టి రక్తం నెలకు, మూడు నెల్లలకు, ఆరు నెల్లలకు ఒకసారి రక్తం ఎక్కించ వలసిన ఆవశ్యకత ఉన్నదని, కావున ఈ వ్యాధి నివారణ, చికిత్స కొరకు ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారు ఎలక్ట్రోఫెర్సిస్ అను ప్రత్యేక పరికరం పద్ధతి ద్వారా ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయు కార్యక్రమం భద్రాచలం రక్తనిధి కేంద్రంలో చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఐటీసీపీఎస్‌పీడీ యూనిట్ హెడ్ మహంతి సిద్దార్థ ప్రారంభించి, ఈ సదుపాయమును ప్రజలందరూ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐఆర్‌సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ.. ఐఆర్‌సీఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు, రాష్ట్ర గవర్నర్ తమిళసాయి సౌందర్యరాజన్ సూచనల మేరకు ఐటీసీ పీఎస్‌పీడీ వారు రూ.5లక్షల వ్యయంతో ఈ వ్యాధి నిర్ధారణ పరికరాలు అందజేశారని, వీటి ద్వారా గిరిజన ప్రాంతంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని తెలుపుతూ, ఆర్థిక సహాయం చేసిన మహంతి సిద్ధార్థకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై.సూర్యనారాయణ, చంగలరావు, పీ.దేసప్ప, వీ.కామేశ్వరరావు, డాక్టర్ వై.భానుప్రసాద్, జీ.రాజారెడ్డి, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ఎండు గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

ఖమ్మం ఎక్సైజ్ డీసీ జనార్ధన్‌రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశానుసారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం టీం, హైదరాబాద్ స్టేట్ టాస్క్ ఫోర్స్, కొత్తగూడెం టాస్క్ ఫోర్స్, భద్రాచలం ఎక్సైజ్ టీం, చెక్‌పోస్ట్ టీం సంయుక్తంగా భద్రాచలంలోని డిగ్రీ కాలేజీ, ఎక్సైజ్ చెక్‌పోస్ట్, బస్టాండ్ వద్ద వాహన తనిఖీలు చేయగా తెలంగాణ రాష్ట్రం హన్మకొండ జిల్లా పరకాలకు చెందిన పోలేపక కళ్యాణ్, బొచ్చు రోహిత్ అనే వ్యక్తులు ఎండు గంజాయిని హోండా షైన్ ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తూ భద్రాచలం ఎక్సైజ్ చెక్‌పోస్ట్ వద్ద పట్టుపడ్డారు. వారి వద్ద నుండి 7 కేజీల ఎండు గంజాయిని, హోండా షైన్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అధికారులు అతనిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మోతిగూడెం సరిహద్దులో గంజాయిని కొనుగోలు చేసి పరకాలకు ఎండు గంజాయిని తీసుకెళ్ళి అక్కడ చిన్న చిన్న పొట్లాలు కట్టి విక్రయిస్తానని అధికారులకు తెలిపినట్లు వివరించారు. ఈ దాడులలో సీఐలు లతీఫ్(హైదరాబాద్), సర్వేశ్వర్(ఖమ్మం), నాగేశ్వరావు(కొత్తగూడెం), రహీమున్నిసా(భద్రాచలం), ఎస్ఐలు అనిల్, మురళి, గౌతమ్, మురళీకృష్ణ, రతన్ ప్రసాద్‌లు, హెడ్‌కానిస్టేబుల్స్ కరీం, రామకృష్ణ, హబీబ్, అలీం, నరేందర్, కానిస్టేబుల్స్ సుదీర్, హన్మంతరావు, వెంకట్, సుమంత్, విజయ్, రాము వెంకరన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కొడుకు జ్ఞాపకార్థంగా అన్నదానం చేసిన తల్లిదండ్రులు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

గత సంవత్సరం సింగరేణి ప్రమాదంలో కానరాని లోకాలకు మృత్యు రూపంలో వెళ్లిన తన కుమారుని జ్ఞాపకార్థం నిత్యం ఆ తల్లిదండ్రులు ఏదో ఒక కార్యక్రమం చేస్తూ ఉన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన తేజవతి సీతారాములు విజయల కుమారుడు చైతన్య తేజ పుట్టినరోజు సందర్భంగా కొడుకు జయంతి వేడుకలు శనివారం ఆ తల్లిదండ్రులు ఘనంగా నిర్వహించారు. తన కొడుకు మృత్యు తదనంతర రెండవ జయంతి సందర్భంగా అంజనాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం చేశారు. ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ అంజనాపురం ప్రధానోపాధ్యాయులు తేజవత్ కిషన్‌రావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తెజవత్ రాఘవరావు, మునావత్ రెడ్డి, భూక్యా సేవలాల్, ఉపాధ్యాయులు రాము, చందు, మధు తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా వారపు సంత, వ్యాపార సంస్థలు

**-ఎస్ఐ రాజ్‌కుమార్**

*సారపాక, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలం సారపాకలో ఆదివారం కేంద్ర మంత్రి హోం శాఖ మంత్రి పర్యటన రద్దయిన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారపు సంత నిర్వహణ, వ్యాపార సంస్థల నిర్వహణ యధావిధిగా కొనసాగించవచ్చని బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. మండల ప్రజలు ఎప్పటికప్పుడు పోలీసు శాఖ అందిస్తున్న సమాచారాన్ని అందుకొని సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆదివాసీ కాంగ్రెస్ కమిటీలో ఆదివాసీలకు అన్యాయం

**-పార్టీలో పదవి ఇచ్చినట్లే ఇచ్చి తొలగించారు ..**

**-ఆదివాసీ కాంగ్రెస్ నాయకుడు ఉబ్బా వేణు ఆరోపణ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేసిన ఆదివాసీలకు ఆదివాసీ కాంగ్రెస్ కమిటీలో తీవ్రమైన అన్యాయం జరిగిందని, గత నెల క్రితం జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షుడి పదవి ఇచ్చి అర్థాంతరంగా తొలగించి వేరొకరిని నియమించడం పట్ల ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉబ్బా వేణు శనివారం ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. దుమ్ముగూడెం అంజుపాక గ్రామానికి చెందిన ఉబ్బా వేణు అనే ఆదివాసీ నాయకుడికి ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా అధిష్టానం నియమించింది. ఈ మేరకు నియామక పత్రాలను భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతులమీదుగా గత నెలలో ఉబ్బా వేణు అందుకున్నాడు. కాగా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా రవి అనే లంబాడీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం పట్ల ఉబ్బా వేణు అసంతృప్తిని వ్యక్తం చేశారు. టీపీసీసీలో సభ్యుడిగా ఉన్న భద్రాచలం డివిజన్‌కు చెందిన ఒక నాయకుడు వ్యక్తిగత కక్ష్యతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తనపై లేనిపోని మాయమాటలు చెప్పి ఆ పదవి నుండి తొలగించడానికి కారకుడయ్యాడని ఉబ్బా వేణు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మెజార్టీ లంబాడా సామాజిక వర్గానికి చెందిన వారికే పదవులు కట్టబెట్టారని, భద్రాద్రికొత్తగూడెం ఏజెన్సీలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసినా ఆదివాసీలకు మొండి చెయ్యి చూపించడం పట్ల అనేకమంది ఆదివాసీలు ఆగ్రహంతో ఉన్నారని ఆయన ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఆదివాసీలకు న్యాయం చేయాలని ఏజెన్సీలోని కాంగ్రెస్ పార్టీ బతికి బట్టకట్టాలంటే ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీలో సముచితమైన స్థానం కల్పించాలని ఆయన అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఇంత జరుగుతున్నా భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య ఆదివాసీ వ్యక్తి అయిన నన్ను పదవి నుండి తొలగించి లంబాడా సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఆ పదవిని కట్టబెడుతుండగా కనీసం ఖండించలేదని విచారం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఆదివాసీలకు సముచితమైన స్థానం కల్పించకపోతే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతుందని ఆయన హెచ్చరించారు.

# 'రైతుగోస-బిజెపి భరోసా'ను విజయవంతం చేయండి



మధిర,ఆగస్టు26(ప్రభాతవార్త)

భారతీయ జనతాపార్టీ ప్రతిష్టాత్మకంగా ఆదివారం ఖమ్మంలో నిర్వహించనున్న 'రైతుగోస- బిజెపిభరోసా' బహిరంగసభకు కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా రానున్నారని, ఈ విజయవంతం చేయాలని భాజపా రాష్ట్ర అధికారప్రతినిధి రాణిరుద్రమ, జిహెచ్ఎంసి కార్పోరేటర్ తోకలశ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మధిరలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకులతో సభవిజయవంతంపై సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని ప్రతిబూత్ స్థాయిలో బహిరంగసభకు పెద్దఎత్తున ప్రజలను సమీకరించాలని కోరారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో దొరలగడీల పాలనకు అంతం పాడడంతో పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంగా భారతీయజనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నదన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో ప్రపంచదేశాల సరసన మన దేశాన్ని అన్నిరంగాల్లో నిలవడంతో పాటు దేశంలో సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమపథకాల నిధులను రాష్ట్రంలోని బిఆర్ఎస్ప్రభుత్వం పక్కదోవపట్టిస్తూ, పథకాలను ప్రజల్లోకి తీసుకుపోకుండా, కేంద్రప్రభుత్వంపై ప్రత్యక్షంగా నిందలు,ఆరోపణలు చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో భాజపాకు ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని వారు కోరారు. ఈసమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, పాపన్న,వెంకటనారాయణ,జిల్లా కార్యదర్శి చిలువేరుసాంబశివరావు, పెరుమాళ్ళపల్లి విజయరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్లరమేష్,మర్శకట్లస్వర్ణాకర్, బియ్యపురామకృష్ణ, కుక్కలరాము, సుమంత్,రవిచంద్ తదితరులున్నారు.

# మండలంలో కోటివృక్షార్చన



మధిర,ఆగస్టు26(ప్రభాతవార్త)

స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ముగింపు నేపధ్యంలో రాష్ట్రప్రభుత్వం శనివారం నిర్వహించిన కోటివృక్షార్చన కార్యక్రమం మధిర మండలంలో, మున్సిపాలిటీ పరిధిలో అధికారులు,ప్రజాప్రతినిధుల నిర్వహించారు. మున్సిపాలిటి పరిధిలోని అంబారుపేట గ్రామంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత, [illegible] శీలంవిద్యాలత,కమీషనర్‌రమాదేవి,కౌన్సిలర్‌లు గద్దలమాధురి,మేనేజర్ రవీందర్‌లు పాల్గొన్నారు. అలాగే మహాదేవపురం గ్రామంలో అటవీశాఖ అధికారిణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి మెండెంలలిత,ఎంపిడివో సిలార్‌సాహేబ్, ఇజిఎస్ ఇసి అరుంధతి తదితరులు పల్లెప్రకృతివనంలో మొక్కలను నాటారు. ,ఆత్కూర్‌గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయక్షేత్రాల గట్లమీద వ్యవసాయశాఖ ఎడిఎ కొంగరవెంకటేశ్వరరావు, గ్రామసర్పంచ్ అబ్బూరిసంధ్యారాణి తదితరులు టేకుమొక్కలను నాటారు. ప్రతిగ్రామంలో ఆయా గ్రామపంచాయితీల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఇతర యంత్రాంగం ఆధ్వర్యంలో హరితహారాన్ని నిర్వహించారు.

## 'ఆశావర్కర్ల' సమస్యలు పరిష్కరించాలి



మధిర,ఆగస్టు26(ప్రభాతవార్త)

పనికి తగిన వేతనాన్ని చెల్లించకుండా ప్రభుత్వం తమతో తీరికలేకుండా పనులు చేయిస్తున్నదని తమ సమస్యలపై దృష్టిసారించి న్యాయం చేయాలని డిమాండ్‌చేయాలని కోరుతూ మండల పరిధిలోని ఆశావర్కర్‌లు శనివారం మధిర తహశీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ రమాదేవికి వినతిపత్రాన్ని అందచేసారు. తమకు ప్రతినెల 1,2తేదీల్లో పారితోషికాలను చెల్లించాలని, జాబ్‌ఛార్టులను విడుదల చేయాలని, పనిభారం తగ్గించాలని, 2021 పిఆర్‌సి ఏరియస్‌ను తక్షణమే చెల్లించాలని, ప్రసూతిసెలవులను వర్తింపచేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని, 32రకాల రిజిస్టర్‌లను ప్రభుత్వమే ప్రింట్‌చేయించి ఇవ్వాలని, వందపడకలు,జిల్లా ఆసుపత్రుల్లో ఆశావర్కర్లకు రెస్ట్‌రూంను ఏర్పాటుచేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు.

## విధుల్లో చేరిన తహశీల్దార్

మధిర,ఆగస్టు26(ప్రభాతవార్త)



మధిర తహశీల్దార్‌గా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వి.వెంకటేశ్వర్లు కలెక్టర్ విపి.గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం విధుల్లో చేరారు. మధిరలో తహశీల్దార్‌గా పనిచేసిన జి.కృష్ణ ఎలక్షన్‌కమీషన్ నిబంధనల మేరకు ఇతర జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో వచ్చిన స్వామి కొద్దిరోజులు మాత్రమే విధుల్లో ఉండి,ఖమ్మం అర్బన్‌కు కలెక్టర్ వారం రోజుల క్రితం బదిలీ చేసారు. మధిర నియోజకవర్గ కేంద్రం కావడం,త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపధ్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో అనుభవం కలిగిన వి.వెంకటేశ్వర్లును ఇక్కడ నియమించినట్లు సమాచారం.

## ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

ఎర్రుపాలెం, (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని జమలాపురం బాలాజీ భవన్ వృద్ధాశ్రమం నందు కింద్లి రూరల్ వెల్ఫేర్ ఒసైటీ వారు మదర్‌థెరిస్సా జయంతిని శనివారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షురాలు వి.అనూష, మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్నా అని చాటిచెప్పిన మానవతా మూర్తి, భారతరత్న మదర్‌థెరిస్సా అన్నారని, పేదలకు అనాధరలకు మదర్ థెరిస్సా చేసిన అమోఘమని కొనియాడారు. పేదలు, వృద్ధులు ఆమె చేసిన సేవలు ఎనలేనివని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అనాధాశ్రమం మేనేజర్ కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రాల వెంకటరామిరెడ్డి, సొసైటీ సభ్యులు పుల్లారెడ్డి, సత్యనారాయణ, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్



ముదిగొండ, ఆగస్టు 26, (ప్రభాతవార్త) :

హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శనివారం వెంకటాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని వెంచర్ నందు మొక్కలు నాటారు. గ్రామ పంచాయితీకి రిజిస్ట్రేషన్ చేసిన భూమి చుట్టూ వెంచరి డెవలపర్స్ ద్వారా పినిషింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తం 0.29 కుంటల భూమిలో 2వేల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సామినేని హరిప్రసాద్, వెంకటాపురం సర్పంచ్ కోటి అనంతరాములు, జిల్లా పరిషత్ సీఈవో వివి అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, డివిజనల్ పంచాయితీ అధికారి ఆర్ పుల్లారావు, ఎంపీడీవో వీడీవీ అశోక్, తహశీల్దార్ పై రామారావు, ఎంపీవో సూర్యనారాయణ, ఉపాధి హామీ పథకం ఇసీ విజయకుమార్, సాంకేతిక సహాయకులు, వెంకటాపురం గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## బోరు ఏర్పాటు చేసిన వారసులు



ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 26

మండలంలోని చొప్పకట్లపాలెం బొడ్రాయి సెంటర్‌లో తెల్లబోయిన రాములు జ్ఞాపకార్థం వారి వారసులు బోరు ఏర్పాటు చేశారు. శనివారం రాములు కుమారులు తెల్లబోయిన కృష్ణయ్య, తెల్లబోయిన ముత్తయ్య, కుమార్తెలు కృష్ణకుమారి, ఎలమంచమ్మలు గ్రామస్తుల ఉపయోగార్ధం బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి పేరు నిలబడేలా ప్రజలకు ఉపయోగం కోసం 50 వేల రూపాయలతో తమవంతు సాయంగా బోరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో బొడ్రాయి, పీర్ల సావిడి, పశువుల ఆస్పత్రికి వచ్చే వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మనవళ్లు తెల్లబోయిన నాగరాజు, గురవయ్య, సర్పంచ్ సుబ్బారావు, తాళ్లూరి రామారావు, బొగ్గవరపు సోమయ్య, మండెపూడి మోహన్‌రావు, మెట్టెల లక్ష్మాద్రి, తెల్లబోయిన నాసరయ్య, తెల్లబోయిన నాగయ్య, మేక వేలాద్రి, షేక్ మస్తాన్, బాలు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్ పాఠశాలలో దెబ్బతిన్న స్లాబ్

### ఊడి పడుతున్న పెచ్చులు- భయాందోళనలో విద్యార్థులు





కామేపల్లి, ఆగస్టు 26 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం ఆర్కేపురం పంచాయతీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్లాబ్ దెబ్బతినడంతో వర్షాలకు కురుస్తుంది. ఇనుప ఊచలు బయటకు వచ్చి పెచ్చులు కూడా ఊడి పడుతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. భయాందోళనకు సైతం లోను అవుతున్నారు. పాఠశాల భవనం నిర్మించి దశాబ్దాలు గడుస్తుండటంతో శిథిలావస్థకు చేరడంతో ఈ దుస్థితి నెలకొంది. ప్రమాద భరితంగా ఉండటంతో విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారు అధికార యంత్రాంగం దృష్టి సారించియుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి భయాందోళనలను నివారించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరారు. ఇదే పాఠశాల భవనంలో అంగన్‌వాడి కేంద్రంను కూడా నిర్వహిస్తున్నారు. పాఠశాలలో నెలకొన్న భవన సమస్య వలన అంగన్‌వాడి సిబ్బంది, చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆందోళన చెందుతున్నారు.

## విరవిగా మొక్కలు నాటాలి

కామేపల్లి, ఆగస్టు 26 (ప్రభాతవార్త):

భావితరాలకు ఆహ్లాదకరమైన జీవన విధానం అందించే దిశగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఏవో బి. తారాదేవి కోరారు. ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా కామేపల్లి మండలం పాత లింగాల కేజీబీవీలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీలతో కలిసి శనివారం మొక్కలు నాటారు. అనంతరం రైతులతో కలిసి కూడా పొలం గట్లపై ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.




## మెడికల్ క్యాంపును పరిశీలించిన రజాక్

*కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని మహ్మద్‌నగర్‌లో శనివారం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పరిశీలించారు. జీఎం శాలెంరాజు ఆదేశాల మేరకు గ్రామంలో ఈ క్యాంపును నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం చాలా సంతోసంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, పిట్‌సెక్రటరీ నాగరాజు, వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన అంగన్‌వాడీలు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసినందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ ప్రియాంక, పీడీ లెనీనాను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు స్వీట్లు తినిపించారు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనేక ఏళ్లుగా ఏఐటీయూసీ చేసిన పోరాటాల పలితమే ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, గోనె మణి, రెడ్డి అరుణ, భూక్యా లలిత, కోరెం శ్రీలత, సునీత, వసంత, దేవీ, అనీత, విమల పాల్గొన్నారు.

## ఎడ్యుకేషనల్ సొసైటీ 31వ సర్వసభ్య సమావేశం

*కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*

సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ 31వ వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. హెడ్డాఫీస్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో డైరెక్టర్ (పా) బలరాం పాల్గొని మాట్లాడారు. ఎడ్యుకేషన్ సొసైటీ వివరాలను, కార్యక్రమాలను సొసైటీ ఆధ్వర్యంలో నడిచే 3 కాలేజీలు, 9 స్కూళ్లకు సంబంధించిన వివరాలను సభ్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో అజెండాలోని వివిధ అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. జీఎం ఎడ్యుకేషన్ ఎన్.వెంకటేశ్వరరావు, డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (ఓపీ) వెంకటేశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్‌కాలేజీ విద్యార్థులకు శిక్షణ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థులకు బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ మోటూరు ధరణీంద్ర, క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ షకూర్‌లు గుండెపోటు, ఇతర అత్యవసర వ్యాధులు సంభవించినప్పుడు రోగిని హాస్పిటల్‌కు తరలించే ముందు అత్యవసరంగా చేయాల్సిన వైద్య పరమైన విషాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, మానిక్విన్‌పై శిక్షణ ఇచ్చారు. ఇటువంటి శిక్షణ పొందిన వారు అత్యవసర సమయంలో వైద్యం అందుబాటులో లేని వారికి ప్రథమచికిత్స ఇవ్వడం ద్వారా ఎంతో విలువైన ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సీనియర్ జనరల్



మేనేజర్ కోనేరు కోటేశ్వరరావు మాట్లాడుతూ... సామాజిక బాధ్యతగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పోతినేని రమేష్‌బాబు సంకల్పం మేరకు ఇప్పటి వరకు ఒక లక్షకు పైగా విద్యార్థులు, డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, ఈ ప్రాంతంలో ప్రజా సంఘాలు, సేవా సంఘాల ఆధ్వర్యంలో ఎవరికైనా ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు, డాక్టర్ అల్లూరి నాగరాజు, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎంఎస్‌లో 12 మంది కాంట్రాక్టు కార్మికులు చేరిక

*కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



స్థానిక కొత్తగూడెం బీఎంఎస్ భవన్‌లో 12 మంది సెంట్రల్ వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు బీఎంఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఎఎంస్ కార్యదర్శి మాధవ్ నాయక్ మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మికులకు ఐఎంఈ చేయించడం జరిగింది. సింగరేణి సంస్థ రూల్ ప్రకారం ఐఎంఏ చేసి వైద్య పరీక్షల ఖర్చులు ఆయా వ్యక్తులు చెల్లించుకోవాలని, ఆ ఖర్చులు యాజమాన్యం ద్వారా రీయంబర్స్‌మెంట్ చేయాలని బీఎంఎస్ చేసిన పోరాటం ఫలితంగా యాజమాన్యం కాంట్రాక్టర్ ద్వారా తిరిగి కార్మికులకు చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, జీవీ కృష్ణారెడ్డి, పిట్ సెక్రటరీ రాజేష్‌లు పాల్గొన్నారు.

## క్రెడిట్ సొసైటీ కొత్త కార్యవర్గానికి సన్మానం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



సింగరేణి కాలరీస్ ఎఅండ్‌పీసీ అండ్ ఎంప్లాయిస్ సొసైటీ పాలకమండలి ఎన్నికల్లో టీబీజీకేఎస్ ఘన విజయం సాధించింది. ఏడుగురు సభ్యుల ప్రాతినిధ్యం ఉన్న ఈ సొసైటీ ఎన్నికల్లో టీబీజీకేఎస్, బీఎంఎస్‌ల పొత్తుతో మొత్తం ఏడుగురు తమ ప్యానెల్ ద్వారా గెలుచుకొని సొసైటీని కైవసం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన వ్యతిరేక ప్యానెల్ మిర్యాల రాజిరెడ్డి వర్గం సభ్యులు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ హెచ్ఎంఎస్, ఇతర కార్మిక సంఘాల మద్దతు కూడగట్టుకున్నప్పటికీ టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ముప్పాని సోమిరెడ్డి నేతృత్వం వహించిన సభ్యులు ఏకపక్షంగా గెలుపొందారు. వీరిని శనివారం కొత్తగూడెంలోని కార్పోరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే గర్వకారణం

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*సుజాతనగర్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే గర్వకారణం అని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ అండదండలతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. మండలంలోని సింగభూపాలెం చెరువులో శనివారం నాడు వంద శాతం సబ్సిడీతో అందజేస్తున్న 7.40 లోల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో మత్స్య సంపద అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, నా తుది శ్వాస వరకు ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అన్నారు. 525 మంది సొసైటీ సభ్యులు చెరువుపై జీవనాధారం సాగిస్తున్నారని, రైతుబందు రైతులకు రుణమాఫీ దళితబందు, బీసీ రుణాలు ఈ పథకాలన్నీ పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిలు పూర్తి చేశానని, మరో 15 రోజుల్లో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో రూ.97 కోట్లు ఇటీవల మంజూరు అయ్యాయని, అందులో సుజాతనగర్ మండలానికి రూ.27 కోట్లు మంఊరు చేశామని అన్నారు. 20 గ్రామ పంచాయతీలను అభివృద్ధి పనుల కోసం మంజూరు చేస్తున్నామని, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, నీటి సమస్యలు అబివృద్ధి పనుల కోసం కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, తహసీల్దార్ శిరీష, జిల్లా ఫిషరీస్ అధికారి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు సవరణ ప్రత్యేక క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*

ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కానయంపును పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం ఐడీవోసీ మీని సమావేశ మందిరంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమీక్షించారు. అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆయా నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతీ వారం సమావేశం నిర్వహించాలని చెప్పారు. ఈ నెల 27వ తేదీ ఆదివారం, వచ్చేనెల 2,3 తేదీల్లో జరగనున్న ప్రత్యేక కానయంపులు నిర్వహణపై గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు తెలియజేసేందుకు టామ్‌టామ్ వేయించాలని అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా వారివారి ఓటును పరిశీలించుకునే విధంగా పరిశీలించే విధంగా సమాచారం క్షేత్రస్థాయికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రబాబు, ఎస్‌డీసీ కాశయ్య, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.

# చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స చేయించిన 'గడల'

**- చిన్నారికి ప్రాణ బిక్ష పెట్టినందుకు**

**తల్లిదండ్రుల కృతజ్ఞతలు**

కొత్తగూడెం, ఆగస్టు 26 - (ప్రభాతవార్త): అభం శుభం తెలియని చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స చేయించి ఆదుకున్నారు హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు... తల్లిదండ్రులు పాల్వంచలోని భజనమందిరం వద్ద జిలేబీలు, సమోసాలు తయారు చేసుకొని కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. పాల్వంచకు చెందిన మహేష్, కమల దంపతులకు నాలుగు సంవత్సరాల కుమార్తె లీనా కొలారియా ఉంది. ఈ పాపకు కణితి అయింది. అది లోపల పేగులతో కలిసి ఉంది. దాని ఆపరేషన్ నిమిత్తం నిమ్స్‌లో, యశోద, అపోలో అడిగితే రూ.10 లక్షల నుంచి రూ.11 లక్షల వరకు కావాల్సి వస్తుంది అవుతాయని డాక్టర్లు తెలిపారు.





అంతస్థోమత ఆ పాప తల్లిదండ్రులకు లేదు. దీంతో ఆ పాప పరిస్థితిని పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్ కు తెలపడంతో ఆయన దగ్గరుండి పాపను చూసి ఈ విషయాన్ని కాంపెల్లి కనకేష్‌కు వివరించారు. ఆయన ఆపరేషన్ కోసం జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్, హెల్త్ డైరెక్టర్ గడల ఎనివాసరావుకు సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి పాపకు ఆపరేషన్ చేయించారు. దీంతో కుటుంబ సభ్యులు గడలకు కృతజ్ఞతలు తెలిపారు.




## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు రక్తనిర్ధారణ పరీక్షలు

చుంచుపల్లి, ఆగస్టు 26 - (ప్రభాతవార్త):



డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రుద్రంపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం లక్ష్మీ విజ్ఞప్తి మేరకు ట్రస్టు సభ్యులు ఈ రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఆండాలదేవి, రాధా, సత్యంబాబు, ట్రస్టు మండల ఇంచార్జి ఆరెల్లి శ్రీనివాస్, జీవీఆర్ ప్రసాద్, పి.సత్యనారాయణ, నరసింహారావు, ట్రస్టు మేనేజర్ అంజి పాల్గొన్నారు.

## ఉధృతంగా పొంగి పొర్లుతున్న ముత్యాలంపాడు వాగు

**-నిలిచిపోయిన వాహనాలు**

ములకలపల్లి, ఆగస్టు 26 (ప్రభాతవార్త) :



ఏజెన్సీ మండలమైన ములకలపల్లిలో ముత్యాలంపాడు-జగ్గాధపురం గ్రామాల మధ్యలో ఉన్న ముత్యాలంపాడు వాగు కురుస్తున్న వర్షాలకు పొంగి ప్రవహించింది. ఎగువ నుంచి వరదనీరు వాగులో చేరడంతో ఆ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు వాగు ఉధృతంగా ప్రవహించడంతో అటుగా వచ్చిపోయే వాహనాలు దాటే అవకాశం లేకపోవడంతో పక్కనే నిలిపి వాగు తగ్గేవరకు వేచిచూశారు. ఇదిలా ఉండగా ముత్యాలంపాడు వాగు పొంగుతుండటంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వానాకాలంలో ఈ వాగు పొంగడంతో జిన్నెలగూడెం, మోటుగూడెం, రాచన్నగూడెం, రావన్నపేట, పాతమోటుగూడెం, పాత జిన్నెలగూడెం గ్రామాలకు జగన్నాధపురం, ములకలపల్లితో సంబంధాలు తెగిపోతుంటాయి. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి ముత్యాలంపాడు-జగన్నాధపురం మధ్య వాగుపై వంతెన ఏర్పాటు చేయాలని బాధిత గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## 135 మొక్కలు నాటిన డైరెక్టర్ (పా) బలరాం

కొత్తగూడెం, ఆగస్టు 26 - (ప్రభాతవార్త): తెలంగాణకు హరితహారంలో, భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపులో భాగంగా సీఎం కేసీఆర్ ప్రతిపాదన మేరకు నిర్వహించబడే కోటి వృక్షార్చనలో సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం, డైరెక్టర్ (ఓపీ) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డిలు పాల్గొని ఇల్లెందు గెస్ట్ హౌస్‌లో శనివారం మొక్కలను నాటారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా మనకున్న 22 శాతం అడవులను 33 శాతం పెంచాలని అలాగే భావి తరాలకు కూడా మంచి వాతావరణాన్ని అందించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. సింగరేణి గెస్ట్ హౌస్‌లో ఒక్కరోజే 135 మొక్కలను డైరెక్టర్ (పా) బలరాం మొక్కలు నాటారు. ఇప్పటి వరకు ఆయన ఒక్కరే 15,933 మొక్కలు నాటారు. ఏజీఎం ఫారెస్టు వివేక్‌బాబు, ఎస్‌వోటు డైరెక్టర్ (పా) వరప్రసాదరావు, ఫారెస్టు ఆఫీసర్ కల్యాణ్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా తీర్చిదిద్దడమే కేసీఆర్ ధ్యేయం : కొత్వాల

పాల్వంచ, ఆగస్టు 26 - (ప్రభాతవార్త):



రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకే రోజు కోటి వృక్షాలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం పాల్వంచ మండల పరిధిలోని రంగాపురంలో పంచాయతీ సర్పంచ్ మాలోత్ హరి ఆధ్వర్యంలో వీరు నాయక్‌తండాలో పాల్వంచ అర్బన్ పార్కులో ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలంలో మొత్తం 36 పంచాయతీల్లో 36 వేల మొక్కలు నాటారు. రంగాపురంలో ట్రాక్టర్‌పై వెళ్లి ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీడీవో అప్పారావు, సీడీపీవో కనకదుర్గ, సర్పంచ్‌లు మాలోత్ హరి, భూక్యా రవీందర్, విజయ్‌కుమార్, జర్పుల కాశమ్మ, ఏపీవో పోరండ్ల రంగా, ఏపీఎం రాంబాబు, ఫారెస్టు బీట్ ఆఫీసర్ రాంబాబు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రాజేశ్వరరావు, మొక్కటి నగేష్, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో వైభవంగా శంకుస్థాపనలు

**కాపు సీతాలక్ష్మీ**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ పరిధిలోని 6,9,10,11,13,14 వార్డుల్లో అభివృద్ధికోసం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు త్వరలో నిర్వహించబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన స్థలాలు జరగబోయే అభివృద్ధి పనులను చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పరిశీలించారు. కొత్తగూడెం అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో పరుగులు పెడుతుందని, ఇందులో భాగంగానే శనివారం శంకుస్థాపనలు అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో నిర్వహించబోతున్నామని, ఇందులో భాగంగానే శంకుస్థాపనలకు స్థలాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, డీఈ, ఏఈ, పంచాయతీ రాజ్ ఏఈ పాల్గొన్నారు.

## ఓపెన్‌స్కూల్ పోస్టర్‌ను విడుదల చేసినా అధికారులు

చంద్రుగొండ, ఆగస్టు 26 - (ప్రభాతవార్త):



తెలంగాణ ఓపెన్ స్కూల్‌సొసైటీకి సంబంధించిన ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను చంద్రుగొండ తహసీల్దారు ఆసియా సుల్తానా, ఎంపీడీవో గద్దె రేవతి, ఎంఈవో సత్యనారాయణ, ఉమనమడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆరినడనేటర్ మద్దినేని పాపారావులు ఆవిష్కరించారు. చదువు మధ్యలో మానివేసిన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం చక్కని అవకాశం కల్పించిందని, ఆసక్తి ఉన్న వారు చంద్రుగొండలోని ఎస్‌కేఎం జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. 15 సంవత్సరాలు నిండిన వారు ఇంటర్మీడియట్ చదువుకు అవకాశం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో రాజు, గురుమూర్తిలు పాల్గొన్నారు.

## మండలంలో కోటి వృక్షార్చన

**- మొక్కలు నాటిన ఎంపీపీ**



చుంచుపల్లి, ఆగస్టు 26 - (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం కోటి మొక్కలు నాటిఏ కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎన్‌కే నగర్, బాబూ క్యాంప్, విద్యానగర్ కాలనీ, చుంచుపల్లి తండా పంచాయతీల్లో ఎంపీపీ బదావత్ శాంతి పాల్గొని మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ పంచాయతీలో, ప్రతీ ఇంట్లో మొక్కలు నాటాలని, తద్వారా ప్రతీ మొక్క సంరక్షించబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ, సర్పంచ్ ధనలక్ష్మీ, గోవింద్, సుగుణ, ఉప సర్పంచ్ శ్రీను, కో ఆప్షన్ మెంబర్‌ఆరీఫ్‌ఖాన్, ఫారెస్టు అధికారులు, సెక్రటరీలు, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, టీఏ నాగరాజు పాల్గొన్నారు.

# నూతన ఆలోచనలకు తెరతీయనున్న బీజేపీ సభ

**- నార్త్ ఈస్టర్న్ స్టేట్స్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది**

**- ఎర్రజెండా మాత్రమే ఉన్న త్రిపురలో కూడా బీజేపీ గెలిచింది**

**- రేపు తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుంది**

**- బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్**



**కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**

రేపటి బీజేపీ సభ నూతన ఆలోచనలకు తెర తీయనుందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఖచ్చితంగా బీజేపీయే అధికారంలోకి వస్తుందని బీజేపీ హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నార్త్ ఈస్టర్న్ స్టేట్స్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిందని, ఎర్రజెండా మాత్రమే ఉన్న త్రిపురలో కూడా గెలిచి తీరిందని, ఇక మిగిలింది తెలంగాణ రాష్ట్రమేనని, అదొక్కటే బీజేపీ లక్ష్యమన్నారు. ఈ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. లోపాయికారీ ఒప్పందం ఉంది కాంగ్రెస్‌కి, బీఆర్ఎస్‌కి అని, కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం పెడితే సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని తెలంగాణ ప్రజలందరి అభిప్రాయమన్నారు. సింగరేణి వంద సంవత్సరాల చరిత్ర కలదని, తెలంగాణ వచ్చిన తర్వాత పూర్వ వైభవం అని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ ఆస్ట్రేలియా, మోజంబియాలో మైనింగ్ చేస్తామని చెప్పిన కేసీఆర్ సింగరేణి దివాలా తీయించారని, 1.6 లక్షల మంది ఉన్న ఉద్యోగులు, తెలంగాణ వచ్చే సరికి కేవలం 62 వేలకు పడిపోయిందని, సింగరేణిలో 43 వేల మందికి తగ్గించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సింగరేణిలో మట్టితీసే కాంట్రాక్టు మాత్రమే ప్రైవేట్ వారికి ఇచ్చే వారు ఇప్పుడు బొగ్గు కాంట్రాక్టు కూడా ప్రైవేట్ వారికే ఇస్తున్నారని, ప్రైవేట్‌పరం చేస్తుందని కేసీఆర్ అని, 51 శాతం రాష్ట్ర, 49 శాతం కేంద్రం వాటా ఉంటే ఎలా కేంద్రం ప్రైవేట్‌పరం చేయగలుగుతుందన్నారు. సింగరేణి ప్రస్తుతం 65 మిలియన్ మెట్రిక్ టన్నులు మైనింగ్ చేస్తుంటే నైనీ, న్యూ పాత్రల 35-40 మిలియన్ మెట్రిక్ టన్నుల గనులను కేంద్రం సింగరేణికి కేటాయించిందన్నారు. కానీ ఏఎంఆర్‌కి ఇచ్చి ప్రైవేట్‌పరం చేసింది కేసీఆర్ మాత్రమేనన్నారు. బీజేపీని ఆశీర్వదిస్తే కేంద్రం అండదండలతో సింగరేణికి ఆనాటి వైభవం తీసుకొని వసానతమని, ప్రైవేట్‌ఫరం చేసిన బొగ్గుగనులను సమీక్షిస్తామని, బీజేపీ నియోజకవర్గానికి ఎక్కడికక్కడే చేరికలు ఉంటాయని, కేసీఆర్ లిస్టు ప్రకటించిన తర్వాత ప్రభంజనం లెక్క మా దిక్కు వస్తున్నారన్నారు. తొలి ముఖ్యమంత్రి దళితుడు అన్న కేసీఆర్ 11 శాతం ఉన్న మాదిగ జాతికి ఒక్క మంత్రి పదవి ఇవ్వలేదని, 0.6 శాతం ఉన్న వారికి మాత్రం 4 మంత్రులు, కీలక శాఖలో ఇచ్చుకున్నారని, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ శాఖలు మాత్రమే వేరే వారికి ఇచ్చారని, నన్ను తొలగించిన మంత్రి పదవి కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. బీసీలు రాజ్యాధికారం కోసం ఎదురుచూస్తున్నారని, బీఆర్ఎస్‌లో అన్ని పదవులు కేసీఆర్ ఆయన కుటుంబానికి మాత్రమే ఇచ్చికుంటున్నారని అన్నారు. ప్రాంతీయ పార్టీలు కుటుంబ పార్టీలు, కుల పార్టీగా మారాయని, కాంగ్రెస్ కూడా పదవులు అన్నీ సోనియా గాంధీ కుటుంబం కనుసన్నల్లో ఉంటాయని, బీజేపీలో చాయ్ అమ్మేవాడు ప్రధాని అయ్యారని, అవడమే కాదు దేశ ప్రతిష్ట పెంచారని అన్నారు. బీజేపీలో అణగారిన వర్గాలకు ప్రాధాన్యం ఉంటుందని, బీజేపీ అన్ని వర్గాలకు అవకాశం ఉంటుందని, కవితను అరెస్టు చేయడం మా డ్యూటీ కాదని, ఆమె తప్పు చేసి ఉంటే శిక్ష తప్పదని, సీబీఐ, ఈడీ చూసుకుంటారన్నారు. వామపక్షాలు సిద్ధాంతాలు కట్టుబడి ఉండాలని, అవే మిమ్మల్ని కాపాడుతాయని, అనిమునుగోడు ఎన్నికలప్పుడు చెప్పా నని, ఎందుకు కేసీఆర్ చంకలో చేరారని, రెండు ఛానళ్లు, ఒక పేపర్ గుంజుకున్నారని, దబ్బనం, సూది సంఘాలు అని విమర్శించి ఎవరని ప్రశ్నించారు. మమ్మల్ని ఎందుకు విమర్శిసానతరని, ఏది పడితే అది మాట్లాడితే ప్రజల్లో చులకన అయిపోతారని, వరంగల్‌లో మా కార్యకర్తల రక్తం కళ్లజూసిన వారితో మేము రాజీపడతామా అని ప్రశ్నించారు. రేవంత్ మీద కేసులు ఎందుకు మూలనపడ్డాయని, కావాలనే కొన్ని పత్రికలు రోజూ బీజేపీ ఊపు తగ్గిందని వార్త విష ప్రచారం చేస్తున్నారని, కావాలనే కాంగ్రెస్‌ను లేపుతున్నారని, రేపు బీజేపీ సత్తా ఏంటో తెలుస్తుందన్నారు.




## సీనియర్ సిటిజన్స్‌కు ఒంటరితనం శాపం కాదు : జడ్జీ భానుమతి

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**

సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి వారికి తగిన ప్రేమ సంరక్షణ, గౌరవం ఇవ్వడం కోసం సీనియర్ సిటిజన్స్ డేను ఆగస్టు 21న జరుపుకోవడం జరుగుతుందని న్యాయమూర్తి భానుమతి అన్నారు. శనివారం పెన్షనర్స్ భవన్ రాంనగర్‌లో కొత్తగూడెంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపయ్య అధ్యక్షతన జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వృద్ధాప్యం శాపం కాదని, దైవ సందర్శన, పుస్తక పఠనం ద్వారా మానసిక పరిపుష్టిని పెంపొందించుకోవాలని అన్నారు. వృద్ధులు తమ జ్ఞానం, అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలకపాత్ర పోషిసానతరని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, సీనియర్ న్యాయవాది లక్కినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన జెడ్పీ సీఈవో

**చుంచుపల్లి, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**



కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీ ఇంక్లైన్, గౌతంపూర్ పంచాయతీల్లో మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా ప్రతీ పంచాయతీలో ప్రతీ ఇంట్లో చెట్లు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, శ్రీ ఇంక్లైన్ సర్పంచ్ మోతి, గౌతంపూర్ సర్పంచ్ పొడియం సుజాత, పంచాయతీ కార్యదర్శులు మదార్‌బాష, ఏం.జ్యోతి, ఈజీఎస్ టీఏ అనీల్, ఎఫ్ఏ కేస్లీ, గౌతంపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చురల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు.

# పాలకవర్గాల కోసమే ఉమ్మడి పౌరస్మృతి



**-ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చడం కోసమే ఉమ్మడి పౌరస్మృతి చర్చను ముందుకు తీసుకువచ్చారని, ఇది పాలకవర్గాల కోసం సృష్టించబడిందని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్ అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో బండారు చందర్‌రావు భవన్‌లో ఉమ్మడి పౌర స్మృతి అంశంపై పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ జరిగింది. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్‌లో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావడం అంటే దేశాన్ని మరింత విభజించడం, పౌరుల మధ్య తగాదా పెట్టడం పెట్టుబడిదారులకు ఇది ఒకక వరంగా తీర్చిదిద్దడం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. మతోన్మాదం, జాతీయ దురహంకారం, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకగా పోరాటాలు సాగించాలని, లౌకికవాదం, శాస్త్రీయ దృకపథం, హేతుబద్ధ ఆలోచన విధానం, నాస్తికత్వంపై ప్రజలను చైతన్యం పరచాలని, ఇప్పటికే ఉన్న పౌర చట్టాల్లోని తిరోగమి అంశాలను సవరించడం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, యు.జ్యోతి, ఎన్.నాగరాజు, జీవనజ్యోతి, కోరాడ శ్రీనివాస్, భూపేంద్ర, ఎస్డి ఫిరోజ్ పాల్గొన్నారు.

## త్రివేణిలో మదర్ థెరిసా జయంతి వేడుకలు



**ఖమ్మం విద్యావిబాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త ః**

మిషనరీస్ ఆఫ్ చారిటీస్ స్థాపించి దీనులకు సేవ చేసిన భారతరత్న మదర్ తెరిసా జయంతి ఉత్సవాలు త్రివేణి పాఠశాలలో జరిగాయి. ఖమ్మం నగరంలో గల వివిధ అనాథ శరణాలయాలకు వృద్ధాశ్రమాలకు పంపించారు. ఇక్కడ విద్యార్థుల ద్వారా సేకరించబడిన పండ్లు ఇతర ఆహార పదార్థాలను వృద్ధులకు పంపినీ చేశారు. ఈ సందర్భంగా పాఠవాల డైరెక్టర్ డా-- గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ... చెప్పే మాటలు కంటే చేసే పనుల పట్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సాయం చేయాలనేటువంటి మాటలతో కాక చేతలతో దానిని చూపించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేద్రప్రసాద్ మాట్లాడుతూ.... విద్యార్థులు సేవా గుణాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్‌రావు, సీఆర్‌వో మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్ క్యాంపస్ ఇన్‌చార్జీ సందీఫ్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



**ఖమ్మం, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
పారదర్శకంగా ఓటరు జాబితా రూకల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి , రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల ధృవీకరణ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టంర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.... జిల్లాలోని పోలింగ్ కేంద్రాల జాబితా వివరాలను ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ప్రతి మండలంలోని తమ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలు సరిగ్గా ఉన్నాయో...? లేవో సరిచూసుకుని ఈఆర్‌వోలు ధృవీకరించాలని అన్నారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్లు, డెత్, షిఫ్ట్ అయిన ఓటర్లు లేకుండా బూత్ స్థాయి అధికారి ధృవీకరించాలని, ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారుల జాబితా వివరాలు రాజకీయ పార్టీలకు అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలు సమర్పించాల్సిందిగా రాజకీయ పార్టీలకు సూచించాలని ఆయన తెలిపారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 5అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా జనాభా ఓటర్ల నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్లలో యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించి వారి



నిష్పత్తిపై సమాచారం అందించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేర జనాభా, ఓటర్ నిష్పత్తి , లింగ నిష్పత్తి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, ఖమ్మం, కల్లూరు, ఆర్డీవోలు, గణేష్, అశోక్, చక్రవర్తి, ఎస్‌డీసీ రాజేశ్వరి, మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్, సీపీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## భవన కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం హెచ్74 ఐఎఫ్టియు అనుబంధం ఆధ్వర్యంలో ఖమ్మం కార్మిక శాఖ డిసిఎల్‌ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. 2019 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న అన్ని క్లైమాలను వెంటనే పరిష్కరించాలని, అలాగే కొత్త రిజిస్ట్రేషన్‌కు, క్లైముల రిజిస్ట్రేషన్ బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, క్లైముల దరఖాస్తు చేసుకొనుటకు దరఖాస్తుదారుడు, అనతి కూతురు మీసేవ సెంటర్లకు రావాల్సి వస్తున్నది, సైటు సరిగా రావడం లేదు, దీని వలన మీసేవ దగ్గరికి రెండు మూడు రోజులు తిరగవలసి వస్తుందని, కావున ఈ విధానం వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అందువలన ఈ బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని కోరడమైనది. అలాగే స్కీములకు ఇచ్చే అమౌంట్ పెంచాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసు పుల్లయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పాలేరు డివిజన్ కార్యదర్శి పి.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌బీఐటీలో ఉద్యోగ సంసిద్ధతపై సెమినార్

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త**



ఎస్‌బీఐటి ఇం జనీరింగ్ కళా శాలలో ఉద్యోగ సంసిద్ధతపై సెమినార్ నిర్వ హించినట్లు కళా శాల చైర్మన్ గుం డాల కృష్ణ తెలిపారు. రోజు రోజుకి అనేక మార్పులు సంభవిస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు నిరంతరం కొత్త సాంకేతికతను, కొత్త అన్వేషణలతో తమను అన్ని కంపెనీ అవసరాలకు ఏలా మార్చు కోవచ్చునో ఈ సెమినార్ ద్వారా తెలియజేశారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, ఎంప్లాయబిలిటీ స్కిల్స్, లెర్నింగ్ స్కిల్స్, డిషిషన్ మేకింగ్, అడాప్టింగ్ న్యూ టెక్నాలజీ, స్మార్ట్ లెర్నింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైజ్ షార్ప్ సీఈవో ఈదవాసు నందాన కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ధాత్రి, ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ అమిత్‌బిందాజి, ఎకాడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, ఎవీవీ శివ ప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, సుభాష్ చందర్, రవీంద్రబాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



### పోలీస్ కమిషనర్‌తో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్, సీఆర్పీఎఫన కమాండెంట్ దరమ్ వీర్ జాఖర్‌లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో కేంద్ర హోంమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత అధికారులు పర్యటన పూర్తి అయ్యే వరకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు అన్ని సదుపాయాలు అంబులెన్స్, ఫైర్ ఇంజన్, కావాల్సిన వాహనాలు స్పేర్‌తో సహ సిద్ధం చేయాలన్నారు. పటిష్ట కార్యాచరణ చేసి అమలు చేయాలన్నారు. ఎక్కడ ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా



ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సహ సన్నద్ధం అవ్వాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, అదనపు డీసీపీ ఏసీ బోస్ ట్రాన్స్‌కో ఎస్ఇ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా॥ బి మాలతి, జిల్లా రవాణాధికారి కిషన్‌రావు, ఖమ్మం ఆర్డీవో జి గణేష్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్త కుటుంబానికి మంత్రి పువ్వాడ ఆర్థిక సాయం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
రఘునాథపాలెం మండలంలోని మంగ్యతండా గ్రామానికి చెందిన మాలోత్ విజయ ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అక్సిడెంట్‌లో మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, పువ్వాడ ఫౌండేసన్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి పువ్వాడ్ పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ అందజేశారు. అనంతరం క్షేత్రగాత్రులైన వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అండగా ఉంటారు అని, వారి పిల్లల చదువులకు మంత్రి పువ్వాడ తోడుగా నిలుస్తారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రియాంక, మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అఫ్జల్, సర్పంచ్లు హరిప్రసాద్, మేంబెం రామారావు, భూక్య జీజ్జు, నాయకులు భాస్కర్, రవీందర్, మత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

**-మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :*



ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన పౌరుడు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు అన్నారు. ఆయన శనివారం ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26, 27 తేదీల్లో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్‌గా నమోదు చేసుకోవాలని అన్నారు. తప్పులు ఉంటే సరి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్ హరితహారం..:**మణుగూరు మున్సిపాలిటీలో శనివారం తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మున్సిపాలిటీ అధికారులు సత్యనారాయణ, విజయ్, లయన్స్ క్లబ్ సభ్యులు ముత్తంశెట్టి నాగేశ్వరరావు, బేతంచర్ల వెంకటేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం సుందరయ్యనగర్ గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ శివకుమార్ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సరస్వతి, వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, నాగజ్యోతి, రవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పరుచూరి రాకేష్

*అశ్వాపురం,ఆగష్టు26,ప్రభాతవార్త*



అశ్వాపురం నుండి గొందిగూడెం వెళ్ళే రహదారి బురదమయమై పాదచారులు నడవలేని పరిస్థితి ఏర్పడింది. అదేమార్గం ద్వారా ఏడు గ్రామాలకు చేరుకునే ప్రజలతోపాటు స్థానిక కాలువబజార్ ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన పరుచూ రాకేష్ తన స్వంతఖర్చులతో రోడ్డుపైవున్న బురదను డోజర్ ట్రాక్టర్ ద్వారా తొలగించారు. రహదారిపై వెళ్ళేందుకు మార్గం సుగమంచేసిన రాకేష్‌ను స్థానికులు అభినందించారు.

# కరెంట్ కోత...దోమల మోత

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలోని భట్టుపల్లి, అనంతారం, కరకగూడెం చిరుమళ్ల, పద్మాపురం, తధితర గ్రామాల్లో ఇష్ట రీతిన విద్యుత్ కోతలు విదిస్తుండడంతో వినియోగ దారులు నిత్యం కష్టాలు అనుభవిస్తున్నారు. వేళాపాల లేకండా ఎప్పుడు పడితే అప్పుడు విద్యుత్ తీసి వేస్తున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారులను అడిగితే ఎల్‌సి తీసుకున్నామని చెబుతున్నారని రాత్రి పూటకూడ ఎల్‌సి పేరిట కరెంటు తోలగిస్తున్నారో అర్థం కావడంలేదని దీంతో తీవ్ర ఇబ్బందులకు గురి కావస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు తీస్తే వ్యాపారాలు ఎలా చేసుకోవాలని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. అసలే వర్షాకాలం అందులో దోమల బెడతో పైగా కరెంటు కోతతో అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇకనైనా అధికారుల తమ తీరను మార్చుకోవాలని లేకపోతే కరెంటు కోతలపై నిలదీస్తామని పలువురు తెలిపారు.

## కొనసాగుతన్న సెకండ్ ఏఎన్ఎంల దీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :*



మణుగూరు మండల కేంద్రంలో సెకండ్ ఏఎన్ఎంల దీక్షలు శనివారం 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. సెకండ్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించి వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు ఆర్.లక్ష్మీనారాయణ, దుర్గ్యాల సుధాకర్, సోందె కుటుంబరావు, మంగి వీరయ్య, శివయ్య, దుర్గేష్, ఉపేందర్, సెకండ్ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**-మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :*



మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో వచ్చే నెల 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఈ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పోలీసులు అభియోగం చేసిన కేసుల్లో రాజీ పడదగిన కేసుల్లో రాజీ పడవచ్చు అన్నారు. మనోవర్తి, గృహ హింస, చెక్‌భౌన్స్ కేసులు, ప్రైవేట్ ఫిర్యాదులు, కౌటర్ కేసుల్లో రాజీ పడి తమ విలువైన సమయాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాస్, న్యాయవాదులు కుర్మ విజయరావు, అంకం సర్వేశ్వర్‌రావు, వలసాల శైలజా, పోశం భాస్కర్‌రావు, సావిత్రి, సంధ్య, మధుసూదన్‌రావు, రుద్ర వెంకట్, వాసవి తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ పార్కులో హరితహారం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :*

మణుగూరు మండల కేంద్రంలో శనివారం ఫారెస్టు శాఖ ఆధ్వర్యంలో అర్బన్ పార్కు నందు తెలంగాణకు హరితహారం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోహియుద్దీన్ చేతుల మీదుగా మొక్కలు నాటి మాట్లాడారు. అడవులు ఉంటేనే వర్షాలు పడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో ద్వాలియ, ఫారెస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ప్రచార దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 26 :*



మణుగూరు మండలంలో శనివారం అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ప్రత్యేక ప్రచార దినోత్సవం నిర్వహించారు. పినపాక నియోజకవర్గం(110) ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు ఏసీలోని ఈ రోస్‌లు, ఎస్‌సీడీలు నిర్వహించడానికి బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అందరూ బీఎల్‌వోలు ఫారం-6, 7, 8తో పాటు సంబంధిత పోలింగ్ స్టేషన్‌లకు హాజరై మొత్తం 315 ఫారం-6లు, 63 ఫారం-7లు, 135 ఫారం-8లు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు,అధికారులు

*అశ్వాపురం,ఆగష్టు26,ప్రభాతవార్త.*



ఒకేరోజు కోటిమొక్కలు నాటాలన్న రాష్ట్రప్రభుత వ్ సంకల్పంమేరకు శనివారం మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు వేలాదిగా మొక్కలు నాటారు. అశ్వాపురం క్రీడాప్రాంగణంలో, పల్లెప్రకృతివనం, బృహత్ పల్లె ప్రకృతివనం, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలోని ఖాళీప్రదేశాలలో, వైకుంతధామాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముత్తినేని సుజాత మాట్లాడుతూ వాతావరణం అనుకూలంగా వున్నందున నాటి మొక్కలన్నింటికి ట్రీగార్డ్స్ ఏర్పాటుచేసి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సర్పంచ్ బానోత్ శారద, ఎంపీడీఓ వరప్రసాద్, సూపరింటెండెంట్ ఈశ్వర్, ఆర్ఐ నాగమణి, పంచాయతీ కార్యదర్శి కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## బృహత్ పల్లెప్రకృతివనంలో మొక్కలు నాటిన సర్పంచ్

*అశ్వాపురం,ఆగష్టు26,ప్రభాతవార్త.*

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఒకేరోజు కోటి మొక్కలు నాటాలన్న 9వ విడుత హరితహారం కార ్యక్రమంలో భాగంగా శనివారం మల్లెలమడుగు సమీపంలోని చింతకుంట బృహత్ పల్లెప్రకృతివనంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బృహత్ పల్లెప్రకృతివనానికి చుట్టూ ఫెన్సింగ్‌లేక కొన్ని మొక్కలు చనిపోయాయని, వాటి స్థానంలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి బిందు, టెక్నికల్ అసిస్టెంట్ సుధారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, పంచాయతీ సిబ్బంది సమ్మయ్య, మల్లయ్య, వెంకన్న, మల్లూరు, భాస్కర్, రమణ, పద్మ, ఉపాధికూలీలు కవిత, ప్రమీల, భవాని పాల్గొన్నారు.

# పంచాయతీ గుమస్తా చేతివాటం-బాధితుల ఆవేదన

**టేకులపల్లి, ప్రభాతవార్త:** తడికలపూడి గ్రామంలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే గ్రామ పంచాయతీ గుమస్తా సతీష్ చేతి వాటం ప్రదర్శిస్తున్నాడని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన బాధిత మహిళలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమకు పెన్షన్ కావాలన్న కళ్యాణ లక్ష్మి తదితర ప్రభుత్వ పథకాలకు సంబంధించి పంచాయతీ గుమస్తా మూడు వేల నుండి ఐదు వేల వరకు తీసుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వేల నుండి ఐదు వేల వరకు తీసుకొని ఐదు సంవత్సరాలు దాటిన తమకు వస్తాయని చెబుతారు కానీ, అవి రావడం లేదని



పంచాయతీ కార్యదర్శి కార్యాలయానికే రాడని అన్నారు. గ్రామంలో వీది లైట్లు , మంచినీటి సమస్య, తీవ్రంగా ఉందని, ఇంటి పన్ను సంవత్సరంలో రెండు సార్లు కట్టించుకుంటారని అన్నారు. శెట్టుపల్లి వెంకటమ్మ కళ్యాణ లక్ష్మి,శెట్టుపల్లి కృష్ణవేణి కళ్యాణలక్ష్మి పథకం కోసం ఒక్కొక్కరు ఐదు వేల రూపాయలు చొప్పున ఆనంద ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేస్తానని జార కార్తిక్ దగ్గర మూడు వేల రూపాయలు తీసుకున్నట్లు గుమస్తా సతీష్‌పై ఆరోపించారు. టేకులపల్లి వచ్చిన కలెక్టర్‌కు విషయాన్ని తెలిపారు. ఆనంతరం ఎంపీడీవోకు తాము ఇచ్చిన డబ్బులను తిరిగి ఇప్పించాలని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు తమకు అందజేయాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శెట్టిపల్లి వెంకటమ్మ, లక్ష్మి, వాసం ముత్తమ్మ, కుంజా బుచ్చమ్మ, కోరం రాంబాయి, భట్టు అరుణ, జార కార్తిక్, జార రాములు, పూనెం జోగయ్య, ఎట్టి సోమక్క, బల్లెం కృష్ణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం టేకులపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం 158,159,160 ,161లలో జరుగుతున్న ప్రత్యేక క్యాంపులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా నంబర్లు వేయించాలని అన్నారు. అక్టోబర్ 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండే యువతి, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 26వ తేది శని, 27వ తేది ఆదివారాల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జాబితా పరిశీలన తదుపరి ఏమైనా తప్పులుంటే నిర్ధిత ఫారాలల్లో సవరణలు మార్పులు చేర్పులకు దరఖాస్తులు చేసుకునే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని బూతు స్థాయి అధికారులను ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. చనిపోయిన ఓటరు వివరాలు సేకరించి విచారణ తదుపతి నోటిసులు జారీ చేసిన తదుపరి మాత్రమే తోలగించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఓటరు నమోదుకు క్షేత్రస్థాయిలో ఇప్పటికే అవగాహన కావాలని కోరారు. ఓటరు నమోదుకు ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆనంతరం టేకులపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో అపరిశుభ్రంగా ఉందని, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా చేయాలని పంచాయతీ



అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో ముఖాముఖి అయిన కలెక్టర్ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని, విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మన బడి పథకంలో భాగంగా ఈ పాఠశాలకు డైనింగ్ హాల్ మంజూరు చేశామని త్వరలో డైనింగ్ హాలు నిర్మాణం పూరినత చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, తహశీల్దార్ కృష్ణవేణి, ఎంపీవో గాంధీ, ఎపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**-మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి**

*మహబూబాబాద్ నెహ్రుసెంటర్, ఆగస్టు26, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని అప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించినవారం అవుతామని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని అయ్యప్పనగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి పూలు, పండ్లు, ఇతర మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడం వలన స్వచ్ఛమైన గాలి, నాణ్యమైన పండ్లు, అందమైన పూలను పొందవచ్చన్నారు. ఒక వేపచెట్టు వంద కూలర్లతో సమానమని కృత్రిమమైన గాలి కంటే సహజసిద్ధమైన గాలిని పీల్చితే ఎటువంటి వ్యాదులు దరిచేరవన్నారు. చెట్లు విరివిగా ఉన్న ప్రదేశంలో వర్షాపాతం ఎక్కువగా నమోదు అవుతుందన్నారు. చెట్ల నుండి వెలువడే ప్రాణవాయువు మానవులకే కాకుండా సమస్త జీవరాసులకు ఎంతగానో ఉపయోగకరం అన్నారు. నేడు మనం నాటిన మొక్కలతో భవిష్యత్ తరాల వారికి స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించినవారం అవుతామన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, వైస్‌చైర్మన్ ఎండి. ఫరీద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, హెల్త్ అసిస్టెంటన లత తదితరులు పాల్గొన్నారు.

# పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** అక్రమంగా వ్యాన్‌లో పశువులను తరలిస్తుండగా స్థానిక చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. విశాఖపట్నంకు చెందిన బి గోవిందు, హైదరాబాద్‌కు చెందిన రాజు అనే ఇద్దరు తుని సంతలో రెండు ఆవులు, 8ఎద్దులను కొని వాటిని అశోక్ లేల్యాండ్ వాహనంలో (టిఎస్08యుకె2340)లో ఎటువంటి జాగ్రత్తలు లేకుండా ఎక్కించి హైదరాబాద్‌కు తరలిస్తుండగా స్థానికంగా తనిఖీ చేయగా వారి వద్ద ఎటువంటి పత్రాలు లేక పోవడంతో వారిని అదుపులోకి



తీసుకొని స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి అట్టి గోవులను పాల్వంచ



గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఇల్లెందు వార్త

## పోలింగ్ బూత్ రూములను పరిశీలించిన కలెక్టర్



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన టేకులపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పోలింగ్ బూత్ రూములను జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా శనివారం పరిశీలించారు. నంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేస్తున్న కిచ్చెన్ బిల్డింగ్‌ను పరిశీలించి 30శాతం పూర్తి చేసి 80శాతం నిర్మాణం పూర్తి అయినట్లు రికార్డులో ఉన్న విషయాన్ని గమనించి సంబంధిత ఏఈ ఎవరు అని అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం పాఠశాల అవరణంలో నిర్మాణంలో ఉన్న బాత్ రూములను పరిశీలించారు.పాఠశాలలో ఆరోవ తరగతి నుండి పదోతరగతి వరకు చదువుతున్న విద్యార్థుల గదులను పరిశీలించి విద్యార్థులతో పాఠశాల గది ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులను మంచిగా చదువుకోవాలని సూచించారు.పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తడికలపూడి గ్రామస్తులు తమకు పెన్షన్ రావడం లేదని తదితర సమస్యలు తెలుపడంతో మండల అభివృద్ధి అధికారికి వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలోని రోళ్ల పాడు గ్రామంలో మొక్కలను పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి భూక్య రాధ,ఎంపీడీవో వీరబాబు, తహశీల్దార్ కె.కృష్ణవేణి, ఎంపీవో గాంధీ, పాఠశాల ఉపాధ్యాయులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## తేజ కుటుంబాన్ని పరామర్శించిన కోరం కనకయ్య



**ఇల్లెందు రూరల్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:** ఇల్లెందు మండలంలోని ఇందిరానగర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ గడపగడప ప్రచారానికి వెళ్తున్న కోరం కనకయ్య అల్లి తేజ అనారోగ్య కారణాల మృతి చెందారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదే సందర్భంలో గత రాత్రి ట్రాక్టర్ బోల్తా పడి చనిపోయిన చింతా సుమన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పాయం లక్ష్మి,స్వాతి, పద్మ, తాటి చుక్కమ్మ, ఎంపీటీసీలు కాంగ్రెస్ కార్యకర్తలు భార్గవ్, సతీష్‌లు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*



ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా శనివారం నిర్వహించారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ మాకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధగా ప్రమాదబీమా, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, నాగమణి, సమత, వెంకాయమ్మ, చిలకమ్మ, వాణి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయ వద్ద ఆశాల ధర్నా



*దమ్మపేట, ఆగస్టు 26 (ప్రభాతవార్త):* పలు డిమాండ్ల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు అనుబంధ ఆశా కార్యకర్తలు స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కన్వీనర్ కొప్పుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పారితోషకం లేని అదనపు పనులను ఆశా కార్యకర్తలతో చేయించరాదని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు నెల్లూరు సునీత, ఎం శారద, రజని, వరలక్ష్మి, సుజాత, ప్రమీల, మణి, వ్య.కా.స నాయకులు కొలికపోగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రవేశానికి 28న స్పాట్ కౌన్సెలింగ్

*దమ్మపేట, ఆగస్టు 26 (ప్రభాతవార్త):* దమ్మపేట గిరిజన గురుకుల బాలుర కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికై ఈనెల 28న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ బి జాను నాయక్ ఓ ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. కళాశాల ఆవరణలో సోమవారం జరుగు కౌన్సిలింగ్‌కు వచ్చే అభ్యర్థులు మార్చి2023 నాటికి ఎస్ఎస్సి పరీక్ష పాసైన విద్యార్థులు మినిమమ్ 7గ్రేడ్ పాయింట్‌లు పొంది ఇంగ్లీష్ మీడియం చదివి ఉండాలని అన్నారు. విద్యార్థులు అన్ని ఒర్జినల్ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలన్నారు. వివరాలకు 9398897705, 9440767416 నెంబర్‌లకు సంప్రదించాలని కోరారు.

## చంద్రయాన్-3 సక్సెస్‌లో మండల విద్యార్థి

*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 26 (ప్రభాతవార్త):* తొలిసారిగా చంద్రుని దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన దేశంగా మన భారత దేశం చరిత్ర సృష్టించడంలో మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన విద్యార్థి డాక్టర్ వి శివరామకృష్ణ భాగస్వామిగా ఉన్నారు.



శివరామకృష్ణ సత్తుపల్లిలోని వనభార్‌లో డిగ్రీ, పిజి చదువుకోగా ఈ సక్సెస్‌లో పూర్వ విద్యార్థి భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్ శ్రీనివాసర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈయన నవభారత్‌లో బిఎస్సీ, ఎంపిసి చదువుకోగా 2009-2016లో ఐఐఎస్ఇఆర్ కలకత్తాలో ఇంటిగ్రేటెడ్ పిహెచ్‌డి, వివరి రెండు సంవత్సరాలు ఉప్పల యూనివర్శిటీ స్వీడన్‌లో ఎక్స్ఛేంజ్ పిహెచ్‌డి పూర్తి చేశాడని అనంతరం జర్మనీలో పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ అసోసియేట్‌గా చేసి 2017 నుండి ఇస్రోలో సైంటిస్ట్‌గా శ్రీహరికోట సతీష్ దావన్ స్పేస్ సెంటర్‌లో ధర్మల ప్రొటెక్షన్ సెక్షన్‌లో నూతన మెటీరియల్స్ తయారీ విభాగంలో పనిచేస్తూ చంద్రయాన్-3 ప్రయోగంలో భాగస్వామి అయ్యాడని వివరించారు. ఇంతటి ఘనత సాధించిన శివరామకృష్ణని నవభారత్ కళాశాల, గుమ్మడవల్లి వాసులు అభినందించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 (ప్రభాతవార్త):* అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా భారతరత్న మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



అనంతరం వెంకమ్మచెరువు ఆంజనేయస్వామి ఆలయ కట్టమీద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు దుర్గారావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, చలపతిరావు, యుఎస్ ప్రకాషరావు, శీమకుర్తి వెంకటేశ్వరావు, జూపల్లి బ్రహ్మారావు, కోటగిరి మోహన్‌రావు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలి




*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:* ఆశాలకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశాలతో కలిసి దర్నా చేసి తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఆశాలతోవెట్టి చాకిరీ చేయించుకుంటూ తగిన వేతనం ఇవ్వటం లేదని, కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించిఎంతో మంది రోగులకు సేవ చేశారని, పెండింగ్‌లో ఉన్న రిస్క్ అలవెన్సులు కూడా ఇంతవరకు మంజూరుచేయలేదని, ఆశాలకు 18 వేల పిక్సిడ్ వేతనం ఇచ్చి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎమ్‌లుగా పదోన్నతికల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జంగిలి వెంకటరత్నం, ఆశావర్కర్లువిజయ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపిలు పరిధిదాటి వైద్యం చేయద్దు



*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:* మండలంలోని ఆర్ఎంపిలు వారి పరిధి దాటి వైద్యం చేయద్దని మండల వైద్యాధికారిణి ప్రియాంకహెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రదమ చికిత్సా కేంద్రాలను, రక్త పరీక్షా కేంద్రాలను సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ఎంపిల వద్దకు వచ్చే రోగుల వివరాలను నమోదు చేయాలని, అనుమానాస్పదంగాఉంటే సమీప ఆరోగ్య కేంద్రానికి పంపించాలని, పరిధికి మించి వైద్యం చేయొద్దన్నారు. అనంతరం గ్రామంలో తిరిగి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు పెరగకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన రోగులకు మందులు అందజేశారు. ఈమె వెంట వైద్య సిబ్బంది కృష్ణయ్య, శారారాణి, నాగేశ్వరరావు, వరప్రసాద్, హారిక, సోనియ తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలలో కోటివృక్షార్చన



*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):* హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ కళాశాలలో కోటి వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని కళాశాల ఆవరణలో మొక్క నాటారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతమైనదని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ రూపొందించారని ఇందులో అందరూ బాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసారవు, సర్పంచ్ సుమతి, కళాశాల ప్రిన్సిపాల్ సాగర్, ఇసి నరేష్, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 26 (ప్రభాతవార్త):* 15 సంవత్సరాలు దాటిన వారు ఓపెన్ స్కూల్ విద్యా విదానంను సద్వినియోగం చేసుకోవాలని సిఆర్‌పి ప్రభాకరాచార్యులు పేర్కొన్నారు. శనివారం కాంప్లెక్స్ పరిధిలోని వడ్డెరబజార్, దొంతికుంట గ్రామాల్లో పర్యటించి 15 సంవత్సరాలు దాటిన బడిబయట పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పనిలోకి వెళ్ళినా చదువుకోవాలని వివరించి ఓపెన్ స్కూల్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.




## మదర్‌థెరిస్సా జయంతి ఉత్సవాలు



*దమ్మపేటరూరల్,ఆగస్టు 26 (ప్రభాతవార్త :* విశ్వమానవ స్ఫూర్తి ప్రధాత మదర్ దెరిస్సా జయంతి ఉత్సవ వేడుకలను మండల పరిదిలోని అంకంపాలెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జరిపారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ' ప్రార్థించే పెదవులకన్నా- సాయం చేసే చేతులు మిన్నా ' అనే సూక్తిని అక్షరాల నిరూపించుకుంటూ పేదలకు ప్రపంచ వ్యాప్తంగా సహాయం చేసిన ఘనత మదర్ థెరిస్సా కు దక్కిందన్నారు. ఎందరో మహనుబావులు ఆమె స్ఫూర్తితో దేశ విదేశాలలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలను ఆదుకుంటున్నారన్నారు. మిషనరీ ఆఫ్ చారిటీస్ ద్వారా కుష్టు రోగులను దగ్గరకు తీసుకొని శరీరకంగా పలు రుగ్మతలను తొలగించారని, విశ్వ వ్యాప్తంగా చేస్తున్న పలు సేవలను గుర్తించిన ప్రభుత్వాలు నోబెల్ శాంతిబహుమతి అవార్డు ను, భారతరత్న అవార్డును అందించి సత్కరించారని ప్రధాన ఉపాధ్యాయులు అన్నారు. మదర్ థెరిస్సా అడుగుజాడల్లో ప్రతి విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సౌజన్య, శ్యామల, నాగేంద్రమ్మ, వీరభద్రమ్, రవి, శ్రీను, గోపాల రావు, లత, వాణీ, దేవి, రజని, సత్యవతి, రమేష్, కుమారి ఉన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అదనపు కలెక్టర్



*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:* జిల్లా అదనపు కలెక్టర్ పర్సా రాంబాబు శనివారం మండలంలో పర్యటించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓటరు లిస్టు ప్రదర్శన, ఓటరు నమోదు ప్రక్రియలను పరిశీలించారు. అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుచేసుకోవాలని కోరారు. ఆయన వెంట తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ప్రత్యేకాధికారి సుబ్బరాజ్, ఆర్.ఐ మధు, సిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



*తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త:* తల్లాడ, కొడవటిమెట్ట, నారాయణపురం, అన్నారుగూడెం పోలింగ్ కేంద్రాలను శనివారం తహశీల్దార్ వి. రవికుమార్ పరిశీలించారు. బిఎల్ఒలకు ఎలక్షన్ కమీషన్ పంపిన కిట్లను తహశీల్దార్ పంపిణీ చేశారు. కొత్త ఓటర్ల నమోదును బిఎల్ఓలు ప్రోత్సహించాలని ఆదివారం కూడా దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. తహశీల్దార్ వెంట ఏఎ యండి. తాజుద్దీన్, ఎఎస్ఓ టి. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా- అధినేత మాటే శిరోధార్యం

## ఎమ్మెల్యే రాములు నాయక్



కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త : అన్ని వర్గాల నిరుపేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం వైద్య సేవలకు ఆర్థికంగా సహకరించేందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అద్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు లబ్దిదారులకు రూ. 95వేలు విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేవారు. ముందుగా మధర్ తెరిసా జయంతి సందర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా బావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తన ఉద్యోగ బాధ్యతలు ఇక్కడే ప్రారంభిచానని రాజకీయ భవిష్యత్తు కూడా ఇక్కడే ముగిసే అవకాశాలు ఉందన్నారు. పార్టీ ఆదేశానుసారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. అధినేత అదేశాలను పాటించటమే మన కర్తవ్యం అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలు ప్రతినిత్యం తనకు అండగా నిలిచి బాసటగా ఉన్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలకు అనుగుణంగా కార్పొరేట్ స్దాయిలో ఎవరైనా వైద్యం చేయించుకుంటే ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందజేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే దిశలో తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా వారికోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ షాధీముబారక్, రైతులకు రైతుబంధు, ఉచిత భీమా, సబ్సిడీపై యంత్ర పరికరాలు, దళిత, బీసీ, మైనార్టీ బందులు, గృహలక్ష్మీ లాంటి ఎన్నో పదకాలు ప్రవేశపెట్టి పేదలకు ఆపద్బాందవుడు అయ్యారన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు , నాయకులు, ప్రజా ప్రతినిధులు, పూలతో, బ్యాండ్ మెళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ వారంలో రాఖీ పండుగ సందర్బంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఆడపడుచులు ఎమ్మెల్యే రాములునాయక్‌కు రాఖీలు కట్టారు. అనంతరం భజ్యాతండా పంచాయితీ మధుర నగర్ గ్రామానికి వాంకుడోత్ కిషన్‌నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో వారి ఇంటికివెళఙ్ఞ కుటుంబ సభ/్యలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రరధాన కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీపీ మాలోత్ శకుంతలా, కిషోర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, అడపా పుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచులు మాలోత్ కిషోర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ మనందరి బాద్యత అని ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ శనివారం పేర్కొన్నారు. మండల పరిధిలోని మోడల్ స్కూల్ నందు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాములునాయక్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం రక్షణ ఉంటుందన్నారు. ఆకుపచ్చని ఆవరణ కోసం పసిడి పచ్చని రాష్ట్రం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. హరితహారంలో నూటికి నూరు శాతం మొక్కలు నాటాలనీ, నాటిన నూటికి నూరు శాతం మొక్కలను మనుగడ సాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అదికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మొక్కలను నాటి పచ్చదనం కనిపించేలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రదాన లక్ష్యమన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో హరితహారం ఒకటన్నారు. రాష్ట్రాన్ని పర్యావరణ హితంగా అన్ని రకాలుగా అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతంగా మలుచుకోవడమే తెలంగాణకు హరితహారం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. భూతాపాన్ని నియంత్రించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించటమే లక్ష్యంగా హరితహారం కొనసాగుతోందని , మరో 5శాతం సాదిస్తే 33శాతం అడవులు ఉన్న రాష్ట్రంగా దేశానికే తెలంగాణ రోల్ మోడల్ అవుతోందన్నారు. అన్నింటా ఆదర్శంగా నిలిచినట్టే, ఇప్పటికే ఆకుపచ్చ సింగరేణిగా మార్చుకున్నామని, దానిని అలాగే కొనసాగిందామని, ఎక్కడ పెరిగే మొక్క పడిపోయినా గమనించి దానికి కట్టే కట్టి సరి చేయాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఫారెస్ట్ అధికారులు కారేపల్లి ఎస్సై పి రామారావు, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, జిల్లా నాయకులు ముత్యాల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, ఎంపీటీసీ దారవత్ పాండ్యనాయక్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సర్పంచ్‌లు బానోత్ కుమార్, మాలోత్ కిషోర్, ఇస్లావత్ సుజాత, బానోత్ పద్మ, మోహన్, బానోత్ సంధ్య రాందాస్, బానోత్ మారుసక్రు, గుగులోత్ సక్రు, భూక్యా విజయనాగేశ్వరరావు, సంత చైర్మణన అడ్డగొడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ లు తోటకూరి రాంబాబు, డేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ నాయకలు అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, సుడిగాలి భిక్షమయ్యా, బత్తుల శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, మైనార్టీ అధ్యక్షులు షేక్ గౌస్‌పాషా, బీసీ సెల్ అద్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, మజీద్ సదర్‌మున్నీరుద్దీన్ ఫటేల్, యూత్‌మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, షేక్ శంషుద్దీన్, షాదీఖాన చైర్మన్ షేక్ షఫీ, యువజన నాయకులు బానోత్ కోటి, గుగులోత్ హారు, నాయకులు సాయిని తిరుపతయ్య, గుడిపూడి నర్సయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, జాల సాంబ, బానోత్ రూప్ల, బానోత్ వీరన్న (చక్రం), షేక్ సంషుద్దీన్, చందర్ తొగరు శ్రీను, వాంకుడోత్ కిరణ్, సింగ్, కొండకండ్ల శ్రీకాంత్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్మీ కాంతమ్మకు ఎమ్మెల్యే పరామర్శ



కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త : సింగరేణి మండల సీనియర్ జర్నలిస్టు అనంతారపు వెంకటాచారి మాతృమూర్తి అనంతారపు లక్ష్మీకాంతమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రశాంతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం సింగరేణి మండల పర్యటనలో ఉన్న వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ విషయం తెలుసుకుని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీకాంతమ్మను పరామర్శించారు. ప్రశాంతి ఆస్పత్రి వైద్యులు సీనియర్ ఫీజీషియన్ డా॥ కేసోజు భరత్ బాబుతో మాట్లాడి మెరుగైన చికిత్సను అందించాలని సూచించారు. జర్నలిస్టు అనంతారావు వెంకటాచారితో మాట్లాడిన ఎమ్మెల్యే లక్ష్మీకాంతమ్మ ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో ఈటల ప్రత్యేక పూజలు

కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త : కారేపల్లిలో బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ పర్యటనతో మండల బీజేపీ శ్రేణ/ల్లో జోష్ నింపారు. వైఎస్ఎన్ గార్డ్ నందు ఏర్పాటు చేసిన బీజేపీ సమావేశానికి ఈటల రాజేందర్ హాజరు కావాల్సిన ఉండగా కొత్తగూడెంలో బహిరంగసభ ఉండడంతో అర్దాంతరంగానే పర్యటన ముగించుకొని వెళ్ళిపోయారు. దీంతో బీజేపీ కార్యకర్తలు అభిమానులు నిరాశకు గురయ్యారు. మొదటిసారిగా కారేపల్లి విచ్చేసిన రాజేందర్‌కు బీజేపీ నాయకులు కాత్రా మోహన్ ఆధ్వర్యంలో సుస్వాగతం పలికారు. బీజేపీ ర్యాలీతో బయలుదేరి పెద్దమ్మతల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అక్కడ నుండి భారీ ర్యాలీగా బస్టాండ్ సెంటర్ వరకు వచ్చి ఈటెల తన పర్యటన ముగించుకొని కొత్తగూడెం బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దనసరి శ్రీను, ప్రదీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్‌రాథోడ్, వైరా నియోజకర్గ ఇన్‌చార్జీ నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్వి మోహన్‌నాయక్, మహిళా మోర్చా జిల్లా అద్యక్షురాలు దొడ్డ అరుణ, సింగరేణి మండల ఇన్‌చార్జ్ కొవ్వూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లేష్, టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు జిత్తా నాయక్, జిల్లా నాయకులు తురక నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు భూక్యా సుజాత, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరకళ్ళ వెంకటేశ్వరరావు, నాయకులు వినోద్, చిరునోముల రామారావు, గడ్డం దిలీప్, సూర్ణపాక జ్యోతి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## అవర్ చేంజ్ టీచర్‌కు దరఖాస్తు చేయండి

కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త : కారేపల్లిలో గల అదర్శ పాఠశాల యందు పనిచేయుటకు తాత్కాలికంగా అవర్ జేంజ్ టీచర్‌కు ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ అక్తర్‌జామన్ తెలిపారు. కారేపల్లిలో శనివారం మాట్లాడుతూ..... తెలంగాణ ఆదర్శ పాఠశాల అదనపు సంచాలకుల ఆదేశానుసారం కారేపల్లి ఆదర్శ పాఠశాలలో తాత్కాలికంగా 9నుండి ఇంటర్మీడియట్ బోటని బోధించుటకు అవర్ చేంజ్ టీచర్ కావలెను. ఎంఎస్‌సీ(బ్యాటరీ) బీఈడి కనీస అర్హత ఉండడంతో పాటు ఇంగ్లీష్ మీడియం చదివి బోదన అనుభవం గల అబ్యర్దులకు ప్రాదాన్యత ఇవ్వబడును, నెలకు గర్శింగా రూ. 18వేలు గౌరవేతనం ఇవ్వబడుతుందని ఆసక్తి గల అబ్యర్ధులు తమ ధృవపత్రాల కాఫీలు జత చేసి సెప్టెంబర్ 2లోపు ధరఖాస్తు చేసుకోనవలెనని పేర్కొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన సౌగంధి

## గురుకులం నుండి నేరుగా మెడికల్ కళాశాలకు...

### అభినందించిన గురుకుల అధికారులు



వైరా,ఆగస్ట్26,ప్రభాతవార్త: వైరా మండలం సిరిపురం(కెజి) గ్రామానికి చెందిన ఐనాల సైదులు, జానకిల కూతురు సౌగంధి యశస్విని ఎంబిబిఎస్ సాధించి అందరికి ఆదర్శంగా నిలిచింది. పదో తరగతి వరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం బెల్లంపల్లిలో చదివింది. అనంతరం ఇంటర్మీడియట్ రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి బాలికల గురుకుల సివోఈలో ఇంటర్మీడియట్ చదివి 2023 నీట్ పరీక్ష వ్రాసి ఎంబిబిఎస్ సాధించింది. ప్రభుత్వ గురుకులంలో చదివిన సౌగంధి తొలి ప్రయత్నంలోనే నీట్‌లో జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం విశేషం. సౌగంధి యశస్విని తండ్రి బెల్లంపల్లి బాలుర గురుకుల సివోఈలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్శిటీ విడుదల చేసిన మొదటి లిస్ట్‌లో ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో గవర్నమెంట్ సీటు(ఏ క్యాటగిరి) సాధించింది. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి కళాశాలలో రిపోర్ట్ చేసింది. ఈ సందర్భంగా సౌగంధికి తాతయ్య, నాయనమ్మలు ఐనాల వెంకటేశ్వర్లు ముత్యాలి మిఠాయిలు తినిపించి తమ ఆనందం పంచుకున్నారు. తమ కుటుంబంలో డాక్టర్ సీటు సాధించిన తొలి వ్యక్తిగా రాబోవు వారికి ఆదర్శంగా నిలవడం ఆనందంగా ఉందని తల్లిదండ్రులు చెప్పారు.

## ఏఐటీయూసి మహాసభలకు తరలి వెళ్లిన కార్మికులు



సత్తుపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త: ఏఐటీయూసీ 16వ మహా సభలు మంచిర్యాలలో నిర్వహిస్తున్న సందర్భంగా సత్తుపల్లి మండల పరిధిలోని జేవీఆర్ మరియు కిష్టారం ఓసీల నుండి సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ నాయకత్వంలో 15 మంది డెలిగేట్స్ కామ్రేడ్స్ శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ మంచిర్యాలలో జరిగే మహా సభలలో సింగేరణి సంస్థను కాపాడుకునేందుకు ఏ విధమైన పోరాటాలు చేయాలనే అంశంపై మహా సభలలో చర్చించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న మోడీని గద్దె దించేందుకు ఈ మహా సభలలో కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్టంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమై సింగరేణి యాజమాన్యం తొత్తుగా మారిందని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకుండా నాటకాలు ఆడుతుందన్నారు. సింగరేణి బొగ్గు సొమ్మును ప్రభుత్వానికి దోచిపెడుతున్న యాజమాన్యం వైఖరిపై, సింగరేణి బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ పై ఈ మహా సభలలో చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ మహా సభలకు ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కోణంనేని సాంబశివరావు, సింగరేని కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య, జాతీయ అధ్యక్షులు రవీంద్ర కుమార్, జాతీయ కార్యదర్శి అమరజిత్ కౌరె లు పాల్గొంటారని యూనియన్ నాయకులు సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య, అడిషనల్ సెక్రటరీ సూర్య ప్రకాష్, జాయింట్ సెక్రటరీ గడ్డం నర్సింహారావు, కిష్టారం ఓసీ సెక్రటరీ భరణి, జి. నర్సింహారావు, పల్నాటి ప్రశాంత్, కాయత వెంకటేశ్వర్లు, మధు, కుమార్, బి.సుధాకర్, తిరుపతి, బి. శేఖర్, తదితరులున్నారు.

## పంట కాలువ పనులు పరిశీలించిన కొండూరు



సత్తుపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త: కరువు, కాటకాలకు నిలయంగా కొనసాగుతున్న వేంసూరు మండలంలోని కందుకూరు, దుద్దుపూడి తదితర గ్రామాలకు వ్యవసాయ భూములకు సాగు నీరుకు గాను పంట కాలువలు నిర్మాణానికి గాను ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సొంత నిధులతో కాలువలకు మరమ్మతులు చేయిస్తున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ వ్యవసాయ భూములకు సాగునీటికి సౌకర్యం కోసం నిర్మిస్తున్నా కాలువ పనులను పరిశీలించారు. మండలంలోని కందుకూరు, తుంబూరు, దుద్దుపూడి గ్రామాలకు చెందిన 2 వేల ఎకరాకలు పై చిలుకు రైతులకు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల ప్రజల కోరిక మేరకు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత ఖర్చులతో ఈ కాలువ పనులు చేయిస్తున్నారు. ఇట్టి నిర్మాణ పనులను సుధాకర్ పరిశీలించి ఆయా గ్రామాల రైతులతో కలిసి మాట్లాడారు. ఆయన వెంట గొర్ల వెంకటప్పారెడ్డి మౌలాలి, తెలగారపు చెన్నారావు, బండి సాంబ, చిల్లపల్లి నాగరాజు, కృష్ణ,పై మూడు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

---



## పులికొండ ప్రాజెక్ట్‌పై మొక్కలు నాటిన ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త మండల పరిధిలోని బ్రహ్మాలకుంట పులికొండ ప్రాజెక్టుపై ఒక రోజు ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శనివారం కట్టపై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఓ మంజుల, ఎఫ్ఆర్ఓ అరవింద్, ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, సిఐ హనూక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్, సర్పంచ్ బాణోత్ పంతులి, సూరపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, క్షత్రియ వెంకటరెడ్డి, ప్రసాద్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎంపిపి, జట్పీటిసి....



ఒక్క రోజు కోటి మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా మండాలపాడు గ్రామపంచాయితీ నందు గల శ్రీ వశిష్ఠ వెంచర్ (గ్రీన్ బెల్ట్) నందు శనివారం ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్ తడికమళ్ళ మంగమ్మ, ఎంపిటిసి కాకటి నిర్మల భారతి, ఎంపిడి, ఎంపిఓ, ఏఇఓ, నాయకులు లక్కినేని వినీల్‌బాబు తదితరులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టీఏ, పిఎస్, ఎఫ్ఏ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



సత్తుపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలోని వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన బండి సోమ కాంతమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ ఎన్. వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హెట్రో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు డా.బండి పార్థ సారథిరెడ్డి స్వగ్రామమైన కందుకూరులో దాదాపు రూ. 3 కోట్లను వెచ్చించి కళాశాలను నిర్మించారు. మాతృమూర్తి బండి సోమ కాంతమ్మ పేరుతో ఈ జూనియర్ కళాశాలకు ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండే కళాశాల నిర్వహించుకోవచ్చని ప్రభుత్వం అనుమతించింది. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం కోర్సుల్లో కొనసాగే ఈ కళాశాలలో ఈనెల 31 వరకు ఇంటర్మీడియట్ లో చేరే విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ కోరుతున్నారు. కళాశాలలో ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు స్కాలర్‌షిప్‌లు అందించడం జరుగుతుందన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో చేర్పించాలని ప్రిన్సిపల్ కోరుతున్నారు. కళాశాలను ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి బాబు తనిఖీ చేసి అడ్మిషన్లు పెంచాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించడం జరిగింది.

## లక్ష్మణ్‌రావుకు తుమ్మల, ఎమ్మెల్యే నివాళి

సత్తుపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త: కిష్టారం గ్రామానికి చెందిన లారీ అండ్ టిప్పర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జేష్ట లక్ష్మణరావు ఇటీవల మృతి చెందగా, ఆయన దశ దిన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తుమ్మల ఆగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వేరు వేరుగా హాజరై లక్ష్మణ్‌రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు నివాళులు అర్పించిన వారిలో జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, ఎంపీటీసీ పాలకుర్తి సునిత రాజు, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, డీసీసీబి డైరెక్టర్ మోదుగు పుల్లారావు, ములకలపాటి విష్ణు, రవి, జువ్వాజి అప్పారావు, మాచినేని రవీంధ్ర,ఎస్. హరికృష్ణారెడ్డి, కనగాల వెంకట్రావు, చాగంటి చిన్న నర్సింహారావు, తాళ్ల రమేష్, జలగం సాయి పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు తప్పకుండా మొక్కలు నాటాలి



కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త పట్టణ పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం మెగా ప్లాంటేషన్ ఒక రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని గ్రామ పంచాయతీకి 250 మొక్కలు చొప్పున మండలంలో మొత్తం 2,32,250 మొక్కలను నాటాలని ఎంపిడిఓ తెలిపారు. అందులో భాగంగా మండలంలోని ప్రతి గ్రామపంచాయితీలో మొక్కలను తప్పకుండా నాటాలని ఎంపిడిఓ తెలిపారు. ముందుగా ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం మొక్కలు నాటటంతో ప్రారంభించారు. అంతే కాకుండా చంద్రుపట్ల గ్రామపంచాయితీలో కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, కల్లూరు డివిజనల్ అధికారి అశోక చక్రవర్తి, కల్లూరు తహశీల్దార్ జంగం బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, ఈజిఎస్ ఏపిఓ హేమమాలిని, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో డాక్టర్ మట్టా పర్యటనలు



కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శనివారం కల్లూరు మండలంలో పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో పెద్దలు తేలూరి యేసు, శిరోమణి కుమార్తె యశోద, ఆనంద్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, మంగపతి, వెన్నవల్లి సర్పంచ్ శ్రీమన్నారాయణ, తోటకూర శేషగిరి, కెవీఆర్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివ నాయక్, ఉస్మాన్, తురాబ్ అలీ, మైనార్టి నాయకులు బాజి, దేవరపల్లి శ్రీను, బత్తుల రాము, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, వసంతరావు, మారుతి వీరయ్య, పంతలు, భూక్యా కృష్ణ, భూక్యా శంకర్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కల్లూరు మండలం బోడేమల్లె గ్రామంలో పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవులూరి శ్రీనివాసరెడ్డిని వారి నివాసంలో మట్టా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు కెవిఆర్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివ నాయక్, అజ్మీరా వినయ్‌కుమార్, శీల కృష్ణారెడ్డి, బత్తుల రాము, ఏనుగు సత్యంబాబు, మంగపతి, ఎంపిటిసి గోపిరెడ్డి, బాణావత్ బాలాజి నాయక్, ఉస్మాన్, తురాబలి, దామాల సురేష్‌బాబు, మైనార్టీ నాయకులు బాజి, దేవరపల్లి శ్రీను, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, అర్జునరావు, వసంతరావు, బండి శ్రీను, కిలారి రామారావు, కాకర్ల రంగారావు, కాకర్ల రామకృష్ణ, కొమ్మినేని అప్పారావు, షేక్ ఇమామ్, మారుతి వీరయ్య, పంతులు, భూక్యా కృష్ణ, బాణావత్ శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న కోటారెడ్డికి నివాళులు

తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంకు చెందిన వేమిరెడ్డి చిన్నకోటారెడ్డి ఇటీవల మృతిచెందగా శనివారం ఆయన దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చేసాం, అప్పుల పాలయ్యాం

**-పలువురు గ్రామ సర్పంచ్‌ల ఆవేదన**

*నేలకొండపల్లి, ఆగస్టు 26 (ప్రభాతవార్త):*

గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టినప్పటికి బిల్లుల పేమెంట్ జరగక అప్పుల పాలయ్యామని, తమకు గ్రామాలలో అప్పులు ఇచ్చేవారే కరువైనారని రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య తీవ్ర ఆవేదన చెందారు. ప్రభుత్వ అధికారులు అభివృద్ధి పనులు చేయమని చెబుతారు, చేసిన పనులకు నెలల తరబడి బిల్లుల కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆయన చెప్పారు. తెలంగాణ క్రీడా ప్రా ంగణం కోసం పంట డబ్బులు వెచ్చిస్తే ఆబిల్లులు రెండేళ్ళయినా రాలేదని, అప్పుల పాలయ్యామని మూటాపురం గ్రామ సర్పంచ్ బాణోతు రాంబాయి వెల్లడించారు. శనివారం నేలకొండపలి ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో రాజేశ్వరపురం, మూటాపురం గ్రామాల సర్పంచ్‌లు పై విధంగా వ్యాఖ్యానించారు. గ్రామాలలో వీధి కుక్కల బెడద



ఎక్కువైందని, వాటిని నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టకుండా కుక్కలు కరిస్తే ఇంజక్షన్లు వేసామని లెక్కలు చెప్పడమేమిటని అమ్మగూడెం గ్రామ సర్పంచ్ గండు సతీష్ ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలలో నిధులు లేవని, పాఠశాలల స్వీపర్‌లకు జీతాలు చెల్లించలేమని, జీతాలు చెల్లించే బాధ్యత మండల పరిషత్ కార్యాలయం వారే చేపట్టాలని రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండాపుల్లయ్య చెప్పారు. చెరువుమాధారం చెరువు నుంచి అక్రమంగా రాత్రి వేళ్ళల్లో షట్టర్‌లు ఎత్తి కాలువల ద్వారా నీరు తరలిస్తుంటే ఎన్ఎస్‌పి అధికారులు ఏమి చేస్తున్నారని మండల పరిషత్ వైస్‌ఎంపిపి పతానవు నాగేశ్వరరావు ప్రశ్నించారు. నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో జరిగే అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేయడం లేదని ఆయన చెప్పారు. ఎన్నికల కోడ్ రాక ముందే గ్రామాలలో అభివృద్ధి పనులను సర్పంచ్‌లు తొందరగా పూర్తి చేసుకుంటే బిల్లుల చెల్లింపులు వెంటనే జరుగుతాయని ఆయన చెప్పారు. నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, మండల తహసీల్దార్ శ్వేత, ఎంపివో శివ, ఎంఇవో కే.రాములు, మండల వ్యవసాయ అధికారిణి అరుణకుమారి, మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి, రాజేశ్వరపురం విద్యుత్ ఏఇ బాలాజీ, మండల సెర్ప్ ఏపిఎం కే.అశోక్‌రాణి, ఐసిడిఎస్ సిడిపివో జే.బాలత్రిపురసుందరి, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత పలువురు ఇతర శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో దమ్మాయిగూడెం పంచాయతీ

**రూ. కోటి 20లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు**

*తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందాయని దమ్మాయిగూడెంసర్పంచ్ ఆలస్య నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం



గ్రామ పంచాయితీ ఎంతో ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సహకారంతో గ్రామంలో రూ. కోటి 20లక్షలు వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు వేశామని ఆయన అన్నారు. ఒక గ్రామ పంచాయితీ నిదుల నుంచి రూ. 50లక్షల



వ్యయంతో సీసీ రోడ్లు ఎన్ఆర్ఈజీఎస్ గత సంవత్సరం రూ. 15లక్షలు ఈ సంవత్సరం రూ. 40లక్షలు జడీఎఫ్ రూ. 5లక్షలు , ఎస్‌డీఎఫ్ రూ. 10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించామన్నారు. నాకు 40సంవత్సరాల రాజకీయ అనుభవం ఉంది. కానీ ఉమ్మడి ఆంధ్ర





ప్రదేశ్‌లో ఉన్నప్పుడు ఇంత అభివృద్ధి ఎప్పుడు చూడలేదని రాష్ట్ర ం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి హాయాంలో గ్రామాలు గ్రామంలో రైతు వేదికలు, వైకుంఠదామం, క్రీడా మైదానం, పల్లె ప్రకృతివనం. నర్సరీలు, క్రిమిటోరియమ్



ఇంటింటికి మరుగుదొడ్లు, ఇంకుడుగుంటలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో నిర్మించామని, గ్రామ ప్రజల సహకారంతో సుమారు నాలుగున్నర సంవత్సరాలు సర్పంచ్‌గా ఎన్నో సేవలు అందించాలని గ్రామ అభివృద్ధితో పాటు గ్రామ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు.

## నిధుల మంజూరుతో గ్రామస్తుల ఆనందం

*మోతె, ఆగస్టు 26, (ప్రభాతవార్త):*

మండలంలోని విభాలపురం గ్రామం నుండి నాయకన్‌గూడెం, అన్నారిగూడెం నుండి కరక్కాయల గూడెం వెళ్లె రోడ్డు మరమ్మతుల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోదాడ నియోజకవర్గంకు విడుదల చేసిన నిధుల్లో మోతె మండలంకు 5 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మంజూరు చేశారు. మండలంలో విభాళపురం నాయకన్‌గూడె రోడ్డుకు 3 కోట్లు, అన్నారిగూడె కరక్కాయలగూడెం గ్రామాల రోడ్డ నిర్మాణంకు 2 కోట్లు నిధులు మంజూరు కావడంతో విభాళపురం అన్నారిగూడెం, కరక్కాయలగూడెం గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి నిదులతో రోడ్డు నిర్మాణం చేస్తే ప్రయాణానికి సులువుగా ఉంటుందన్నారు. రైతులు తమ వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లుటకు ట్రాక్టర్లు, వాహనాలు ప్రయాణించడానికి ప్రయాణికులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. విభాళపురం గ్రామ రైతులు మైనంపాటి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఏపూరి వీరాస్వామి, మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, నాయిని వెంకన్న, మొక్క వీరస్వామి, మొక్క రామ్మూర్తి, శేషగిరి, వీరస్వామి, గంట వీరబాబు, పడిశాల వెంకటేష్, మహేష్, శ్రీకాంత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

*ఆలేరు, ఆగస్టు 26, (ప్రభాతవార్త):*

గృహలక్ష్మీ పథకం లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఎగ్బల్ కోరారు. శనివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో లబ్దిదారులు ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి రమేష్, గరగాని మల్లేశం, తాళ్లపల్లి గణేష్, కాసుల నరేష్, చెన్న రాజేష్, బోనగిరి గణేష్, వడ్డేమాన్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: చైర్మన్

*ఆలేరు, ఆగస్టు 26, (ప్రభాతవార్త):*


మొక్కల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శనివారం గోల్డెన్ సిటీ వెంచర్‌లో 4500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, కౌన్సిలర్ బేతిరాములు, కోఆప్షన్ మెంబర్ ఎండీ రియాజ్, కర్రె అశోక్, మున్సిపల్ సిబ్బంది ఉపేందర్, పోరెడ్డి ప్రసాద్, ఏలియా, విబికే అన్నపూర్ణ, స్కూల్ విద్యార్థినిలు విద్యార్థులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

క్రాంతి నగర్‌కు చెందిన ఐటీవేల చింతకింది శంకర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని పద్మశాలి చేయూత సభ్యులు తెలుసుకొని శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి, చిక్క శ్రవణ్‌కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు ఓటర్‌గా పేరు నమోదు చేసుకోండి



*నేలకొండపల్లి, ఆగస్టు 26 (ప్రభాతవార్త):*

పద్దెనిమి ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఎస్.శ్వేత వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అధ్యక్షతన ఓటరు నమోదు అవగాహనా సదస్సు జరిగింది. తహసీల్దార్ ఎస్.శ్వేత మాట్లాడుతూ ఓటు ప్రాధాన్యత, నమోదు, ఆవశ్యకత గురించి వివరించి చెప్పారు. ఓటరు లిస్టులో పేరు నమోదు తదుపరి పేరు ఉందో లేదో ఓటర్ జాబితాలో సరి చూసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.కవిత, అధ్యాపకులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మాధవి, అనిత, కోటమ్మ, డాక్టర్ ఆర్.వెంకట్రాజమ్, కోటేశ్వరరావు, అప్పారావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పూజలు



*నేలకొండపల్లి, ఆగస్టు 26 (ప్రభాతవార్త):*

నేలకొండపలి ్ల లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు రెండు రోజుల పాటు జరుగనున్న అష్టోత్తర శతకళశ అభిషేక సహిత సుదర్శన నారసింహా హవనమును పురస్కరించుకుని శనివారం స్వామి వారి దేవస్థానం నందు పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమైనాయి. దేవాదాయ, ధర్మాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి పి.నారాయణా చార్యులు, దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 5గంటలకు సుప్రభాతం, 6గంటలకు నిత్య ఆరాధన, సేవా కాలము, ప్రాభోదిక ఆరగింపు, 8గంటలకు శ్రీవిశ్వక్సేన ఆరాధన, పుణ్యహవాచనము, రక్షాబంధనము, దీక్షాధారణ, అష్టోత్తర శతకళశ మండప ఆరాధన అభిషేకము, నివేదన, తీర్ధప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి అవగాహన శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, ఆగస్టు 26 (ప్రభాతవార్త):*



నేలకొండపలి ్ల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నందు శనివారం బసవతారకం ఇండో-అమెరికన్ హస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన క్యాన్సరు వ్యాధి పై అవగాహన, క్యాన్సరు ముందస్తు నిర్ధారణ పరీక్షల శిబిరం విజయవంతమైంది. స్థానిక స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 200 మందికి క్యాన్సరుకు వ్యాధికి సంభందించి పరీక్షలు వైద్యులు చేసారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ సుధాకర్‌కుమార్, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సులోచన రోగులకు వైద్య పరీక్షలు జరిపారు. ఈ శిబిరంలో ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రోగులకు సేవలు అందచేసారు.

# పెద్దాయన కదలికలపై ఇంటిలిజెన్సీ
# నిఘా
## కాంగ్రెస్‌తో టిడిపి దోస్తీకి రంగం సిద్ధం?
### క్యాడర్‌కి సూచన ప్రాయంగా వెల్లడించిన ప్రముఖుడు
### పేట నియోజకవర్గంలో వేగంగా రాజకీయ సమీకరణాలు



అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఎన్నికలన్నాక రకరకాల కప్పగంతులు, మార్పుచేర్పులు, ఎప్పుడూ ఉండేవే. అందులో పెద్దగా ఆశ్చర్యపోవాల్సింది ఏదీ లేనప్పటికీ, అశ్వారావుపేట సిగ్మెంట్‌లో ఈసారి మాత్రం చిత్రవిచిత్రాలు దొర్లుతున్నాయి. సిట్టింగ్ ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావు తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థిగా తిరుగులేని విజయాన్ని సాధిస్తారని, తన అనుచరగణమంతా ధీమా వ్యక్తం చేస్తున్నారు. తుమ్మల నాగేశ్వరరావు వల్ల ప్రతికూల తలేవీ ఉండవని ఆ పార్టీ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుండగా, శనివారం ఒక ఆసక్తికర పరిణామం ప్రభాతవార్త దృష్టికి వచ్చింది. నియోజకవర్గ తెలుగుదేశం కీలక వ్యక్తులు కొందరు, ఉదయం నియోజక వర్గానికి వచ్చిన ఓ పెద్దాయన్ని కలిశారు. ఆయన పిలిపించారా లేక మర్యాదకోసం వీళ్ళే వెళ్ళారో స్పష్టత లేదుగానీ, వారిమధ్య జరిగిన సంభాషణ అనధికారికంగా బయటికొచ్చింది. " ఈ ఎన్నికల్లో మా పాత్ర ఏమిటని ? రాజకీయ అడుగులు ఎలా వేయాలని ?" సలహా కోరిన మీదట, సదరు అగ్రజుడి జవాబు భవిష్యత్ కాంగ్రెస్-తెలుగుదేశంల చెలిమిని సూచిస్తున్నట్లుగా ఉన్నదని, దేశంకి చెందిన ఒక బాధ్యుడు ప్రభాతవార్తకు వివరించారు. నేరుగా ఆ పెద్దాయన విడమరచి చెప్పకున్నా, అంతర్లీన భావం తనకు ఇలానే స్ఫురించిందని పేర్కొన్నారు. 2018 ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ వారు ఎంఎల్ఎ సీటుని టిడిపికి త్యాగం చేసినందున, అందుకు ప్రతిగా ఈ సారి తెలుగుదేశం మానసికంగా సిద్ధంగా ఉండాలనే సౌండ్ పరోక్షంగా తనకు వినిపించిందని ఆ కీలక నాయకుడు వివరించారు. అంతే కాదు., ఈసందర్భంగా మరో ముఖ్యమైన ప్రస్తావన కూడా కొందరు (అగ్రజుని ఇంటి నుంచి బయటికి వచ్చిన తరువాత) ప్రస్తావిస్తున్నారు. రేవంత్‌రెడ్డికి చేయూత అందించాల్సిన ధర్మం కూడా ఉన్నదంటూ వీళ్ళు., తెలంగాణాలో 2015 నాటి ఓ ప్రధాన ఎపిసోడ్‌ని గుర్తుచేయడం గమనార్హం. ఇలా ఈ నాయకులు సదరు ప్రముఖుని నివాసగృహం నుంచి బయటకు వచ్చారో లేదో.,ఇంటిలిజెన్సీ ఆరాతీయడం మొదలెట్టింది. ఇది వారి నిరంతర విధి అయినాకూడా క్షణాల్లో పాదరసంలా కదిలారంటే, వేగుల వ్యవస్థ ఎంత పటిష్ఠంగా ఉన్నదో గ్రహించవచ్చు. ఆయన కదలికలను చాలా నిశితంగా గమనిస్తున్నట్లు దీన్నిబట్టి అవగతమవుతున్నది. అంతేకాదు తెలుగుదేశం-కాంగ్రెస్‌ల కలయిక మీద కూడా ప్రత్యేక దృష్టిపెట్టినట్లు ధృవపడుతున్నది. రాబోయే రోజుల్లో స్థానిక రాజకీయం మరిన్ని మలుపులు తిరుగుతుంది.




## ఘనంగా భారత వజ్రోత్సవ కోటి వృక్షారచన కార్యక్రమం
### -మొక్కలు నాటిన కలెక్టర్, కమిషనర్, మేయర్, ఎమ్మెల్సీ, సుడా చైర్మన్‌లు

ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం అటవీ శాఖ డిఎఫ్ఓ సిద్దార్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఖమ్మంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ నందు ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ కోటి వృక్షారచన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఎమ్మెల్సీ తాతా మధు, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావూరి కరుణ, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ మల్లేశ్వరి, ఖమ్మం అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ గాంధీ పార్క్ నందు కార్పొరేటర్ గొల్ల చంద్రకళ వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లు పాల్గొని, మొక్కలు నాటారు.

## కేంద్ర మంత్రి పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలి
### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:



గౌరవ కేంద్ర హోం మంత్రివర్యులు అమీత్‌షా భద్రాచలంశ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి ఆదివారం వస్తున్న సందర్భంగా అన్ని రకాల భద్రత ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. సెక్టార్ వారీగా అధికారులను కేటాయించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అధికారులందరితో భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గోవా అసెంబ్లీ ఎమ్మెల్యే సంకల్ప్ అమోన్‌కర్‌మర్మ, జార్ఖండ్ రాష్ట్రంలోని దేవగాడ్ ఎమ్మెల్యే నారాయణరాజులు విరివిగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం వేదపండితులు దేవస్థాన ఆవరణంలో శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.



## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లాకలెక్టర్ డాక్టర్ ప్రియాంక

కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం టేకులపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం 158, 159, 160, 161లలో జరుగుతున్న ప్రత్యేక క్యాంపులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్‌కేంద్రాలు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా నంబర్లు వేయించాలని అన్నారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 26వ తేదీ శని, 27వ తేదీ ఆదివారాల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రతీ ఓటరు తప్పనిసరిగా తన ఓటును పరిశీలన చేసుకోవాలన్నారు. అనంతరం టేకులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా ఉందని, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, తహసీల్దార్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలి



### జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 26, ప్రభాతవార్త :

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. శనివారం వి వెంకటయపాలెంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సెక్టార్ అధికారి కేంద్రాన్ని సందర్శించిందా...? లేనిది...? అడిగి తెలుసుకున్నారు. ఆధార్ ట్యాగింగ్ ప్రక్రియ ఎంతవరకు జరిగింది....? నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి ఎన్ని ఫారాలు వచ్చింది...? 18-19 సంవత్సరాల వయస్సు వారు ఎంత మంది ఉన్నది..? ఎలక్ట్రోరల్‌లో ఎంతమంది ఉన్నది.... వేరే గ్రామాల ఓటర్లు ఎవరైనా నమోదై ఉన్నారా..? తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీఎల్వో రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు నిండిన వారంరూ అక్టోబర్ 1, 2023 నాటికి 18సంవత్సరాలు నిండబోయే పౌరులు ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో, వివిధ వృత్తి నైపుణ్య విద్యార్థులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రధానోపాధ్యాయుల సహకారంతో చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా చూడాలని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ఆగస్టు 21న విడుదల చేశామని, ఆగస్టు 26,27సెప్టెంబర్ 2,3వ తేదీల లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం శిబిరాన్ని ఏర్పాటు చేసి నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మరణించిన వ్యక్తుల వివరాలు ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 19లోపు తెలియజేయాలని, అక్టోబర్ 1, 2023 నాటికి 18సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ కోసం దరఖాస్తు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఎం షాలిని, కె కవిత తదితరులు పాల్గొన్నారు.